పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# భారత్, జపాన్‌ల మధ్య దీర్ఘకాలిక స్నేహబంధం

## 'జపాన్ ఫెస్టివల్-2026'లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, జపాన్‌ల మధ్య ప్రజాస్వామ్య విలువలు, పరస్పర గౌరవంతో కూడిన దీర్ఘకాలిక స్నేహబంధం ఉందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. హైదరాబాద్ జపనీస్ అసోసియేషన్, నారా జపాన్ హబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మాదాపూర్‌లోని సైబర్ గార్డెన్స్‌లో 'జపాన్ ఫెస్టివల్-2026' నిర్వహించారు. హైదరాబాద్-జపాన్‌లోని మియోషి నగరాల మధ్య సిస్టర్ సిటీ ఒప్పందం కుదిరి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్పీకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తయారీ, సాంకేతిక

- మిగతా 6లో...

# రెండో పంట సాగు చేయకుండా రైతులు సహకరించాలి

### మంత్రి పొంగులేటి వినతి

### సీఎం నేతృత్వంలో ప్రధానిని కలిసి.. రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరుతామని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో.. రైతులు పెద్దమనసుతో ఆలోచించి రెండో పంటను సాగు చేయకుండా ప్రభుత్వానికి సహకరిం చాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కూసుమం చిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం జుజ్జుల రావుపేటలో తాగునీటి పథకం ట్యాంకు నిర్మాణం, మంగలి తండాలో పంచాయతీ భవనం ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడారు. కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం రద్దు చేయబో తోందంటూ ప్రతిపక్షాలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఆ పథకాన్ని కొనసాగిస్తామన్నారు.'రాష్ట్రంతో పాటు ప్రపంచమంతా ఎల్‌నినో ప్రభావం వల్ల విద్యుత్తు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. గతంలో రూ.7, 8కు యూనిట్ విద్యుత్తు లభించేది.. ఇప్పుడు రూ.15కు కొనుగోలు చేయాలన్నా.. లభించే పరిస్థితి లేదు. రాష్ట్రంలో మొదటి పంటే చివరి దశకు చేరింది. సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు కృతనిశ్చయంతో ఉన్నారు. సాగునీటికి ఇబ్బంది రాకుండా, ఖరీఫ్ పంటలు కాపాడేందుకు మెరుగైన విద్యుత్తు సరఫ రా ఇవ్వాలని ఆదేశిం చాం. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై చర్చించేందుకు ఒకటిరెండు రోజుల్లో మంత్రివర్గ అత్యవసర సమావేశం ఉంటుంది. సాగులో ఉన్న పంటలను కాపాడటం, తాగునీటి కొరత తలెత్తకుం డా చర్యలు, విద్యుత్తు వినియోగం తదితర అంశాలపై అందులో చర్చిస్తాం. రాష్ట్రాన్ని ఆదుకోవడంలో కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి. ఈ మేరకు ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రివర్గంతో కమిటీ ఏర్పాటు చేసి.. ప్రధాని మోదీని కలుస్తాం. అఖిలపక్ష సమావేశం నిర్వహించి వారి సూచనలూ స్వీకరిస్తాం' అని మంత్రి పొంగులేటి వెల్లడించారు. కార్యక్రమాల్లో కలెక్టర్ దివాకర టీఎస్, సీపీ సునీల్‌దత్, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఏదులాపురం పురపాలక సంఘం అధ్యక్షురాలు అనిత పాల్గొన్నారు.

మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్.. నిందితులను ప్రవేశ పెట్టిన పోలీసులు..



# రూ.30 లక్షల ఆర్థిక లావాదేవీలే..!

# హత్యకు కారణం..!

### నమ్మించి పిలిచారు.. గొంతు నులిమి హత్య చేశారు..

### పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించిన మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి..

- నేమారాం చౌదరి హత్య కేసును ఛేదించిన పేట్ బషీరాబాద్ పోలీసులు..!
- రూ.30 లక్షల పెట్టుబడి డబ్బుల వివాదమే హత్యకు కారణంగా పోలీసుల వెల్లడి..
- పూజలు చేస్తామని నమ్మించి నిర్జన ప్రాంతానికి తీసుకెళ్లిన నిందితులు..!
- గొంతు నులిమి హత్య.. పొదల్లో మృతదేహం పడేసి పరారీ..!
- షామీర్‌పేట చెరువులో ఫోన్ పడేసి సాక్ష్యాల చెరిపివేతకు యత్నం..!
- సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో ఎనిమిది ప్రత్యేక బృందాల దర్యాప్తు..
- ఇద్దరు నిందితుల అరెస్ట్.. రూ.1.80 లక్షల నగదు, రెండు ఫోన్లు, ఆటో స్వాధీనం..

-4లో



హత్యకు గురైన.. నేమారం చౌదరి..(ఫైల్‌ఫోటో)



# ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా..

## రామచందర్‌రావుకు పొన్నం సవాల్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఓటు కోల్పోయిన ఒక్కరినైనా చూపించగలరా.. అంటూ తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు చేసిన సవాల్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తానని.. తేదీ, సమయం చెప్పాలని సవాల్ విసిరారు 'సర్' పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని ఆరోపించారు. రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు, హైదరాబాద్‌లో 40లక్షల ఓట్లు పోయాయన్నారు. ఓటరు జాబితా సమగ్ర ప్రక్షాళనను సరిగా చేయాలని.. అంతేగానీ ఓటు కోసం కొట్లాడేవారిని దూషించడం తగదన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో.. అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు.




గాజులరామారంలో వోక్షిత్ ఎంక్లేవ్ ప్రవేశ ద్వారం (కమాన్) ప్రారంభం..

- గాజులరామారం లోని వోక్షిత ఎంక్లేవ్-2 కాలనీ ప్రవేశ ద్వారం ప్రారంభ వేడుకలు..
- అభివృద్ధికి ఐక్యతే పునాది అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి..
- ఆర్చ్ నిర్మాణానికి కాలనీవాసుల చందాలతో సగం నిధులు..
- మరో సగం వ్యయాన్ని భరించిన తత్వ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం..
- కాలనీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఆర్చ్ ఏర్పాటు..
- కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధ్యమే.. అభివృద్ధి అందరి బాధ్యత..
- అసోసియేషన్ సభ్యుల కృషికి కాలనీవాసుల అభినందనలు..
- అసోసియేషన్ సభ్యులను- తత్వ పాఠశాల యాజమాన్యాన్ని సత్కరించిన నివాసితులు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, అక్టోబర్ 11:** కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చని, ఐక్యతతో ముందుకు సాగితే ఏ కాలనీ అయినా అభివృద్ధి పథంలో పయనిస్తుందని, గాజులరామారం లోని వోక్షిత్ ఎంక్లేవ్ ఫేజ్-2 కాలనీ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.. కాలనీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే సంకల్పంతో అసోసియేషన్ సభ్యులు, నివాసితులు సమిష్టిగా కృషి చేసి ప్రవేశ ద్వారం కమాన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమని వారు తెలిపారు.. తత్వ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం కాలనీవాసుల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. వోక్షిత్ ఎంక్లేవ్ ఫేజ్-2 కాలనీ ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన ఆర్చ్‌ను ఆదివారం తత్వ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసుల సమక్షంలో ప్రారంభించారు. కాలనీకి వచ్చే వారికి స్వాగతం పలికే విధంగా ఉందని అన్నారు.. కాలనీకి స్పష్టమైన గుర్తింపు కల్పించడంతో పాటు, కాలనీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఈ ఆర్చ్‌ను ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు..

# ఐకమత్యమే బలం..!

# సమిష్టి కృషే అభివృద్ధికి మార్గం..!

-5లో

### వోక్షిత్ ఎంక్లేవ్ ఫేజ్-2లో ఘనంగా ప్రవేశ ద్వారం కమాన్ ప్రారంభం..

## 'ఎస్ఎల్‌బీసీ'ని పూర్తిచేయడమే

# నా జీవిత లక్ష్యం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీశైలం సొరంగ మార్గం పనులను 2028 జూన్ నాటికి పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తన జీవిత లక్ష్యమని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లాలో ఆదివారం ఆయన పర్యటించారు. కనగల్ మండలం తేలకంటిగూడెం, శేరిలింగోటం వద్ద రూ.74 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. తేలకంటిగూడెం నుంచి తొరగల్ జంగమాయిగూడెం మీదుగా ముషంపల్లి వరకు, చెట్లచెన్నారం నుంచి చిన్నమాదారం, తంగెళ్లవారిగూడెం మీదుగా ముషంపల్లి వరకు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారులు ఉంటే అభివృద్ధి జరిగి పరిశ్రమల స్థాపన జరుగుతుందని.. యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. తనకు ముఖ్యమంత్రి కావాలనే ఆలోచన లేదని.. లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు హామీ ఇస్తేనే వచ్చే ఎన్నికల్లో బరిలో నిలబడతానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్.. నిందితులను ప్రవేశ పెట్టిన పోలీసులు..




# రూ.30 లక్షల ఆర్థిక లావాదేవీలే..! హత్యకు కారణం..!

## నమ్మించి పిలిచారు.. గొంతు నులిమి హత్య చేశారు..

## పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించిన మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి..



హత్యకు గురైన.. నేమారం చౌదరి..(ఫైల్‌ఫొటో)



మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి..

- నేమారాం చౌదరి హత్య కేసును ఛేదించిన పేట్ బషీరాబాద్ పోలీసులు..!
- రూ.30 లక్షల పెట్టుబడి డబ్బుల వివాదమే హత్యకు కారణంగా పోలీసుల వెల్లడి..
- పూజలు చేస్తామని నమ్మించి నిర్జన ప్రాంతానికి తీసుకెళ్లిన నిందితులు..!
- గొంతు నులిమి హత్య.. పొదల్లో మృతదేహం పడేసి పరారీ..!
- షామీర్‌పేట చెరువులో ఫోన్ పడేసి సాక్ష్యాల చెరిపివేతకు యత్నం..!
- సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో ఎనిమిది ప్రత్యేక బృందాల దర్యాప్తు..
- ఇద్దరు నిందితుల అరెస్ట్.. రూ.1.80 లక్షల నగదు, రెండు ఫోన్లు, ఆటో స్వాధీనం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 11:** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన మార్వాడీ వ్యాపారి నేమారాం చౌదరి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఆర్థిక లావాదేవీలే ఈ హత్యకు ప్రధాన కారణమని , రూ.30 లక్షల పెట్టుబడి డబ్బులకు సంబంధించిన వివాదమే హత్యకు కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు, ఆదివారం పత్రికా సమావేశంలో, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సయ్యద్ ఉజ్జమాన్ ఖాస్మి (ఎ-1), మరో నిందితుడు షేక్ పటు అలియాస్ హమీద్ (ఎ-2)లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.. నమ్మించి పిలిచి.. పథకం ప్రకారమే హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలిపారు.. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి గుండ్లపోచంపల్లి ప్రాంతంలో నివసించే నేమారాం చౌదరిం

కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.. మరుసటి రోజు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయన మృతదేహం లభ్యమైంది. తొలుత మిస్సింగ్ కేసుగా ప్రారంభమైన దర్యాప్తులో, చౌదరి హత్యకు గురైనట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం కేసును పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసి, అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. నిందితులను త్వరగా పట్టుకుని బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ రాజస్థాన్‌కు చెందిన ఆయన సామాజిక వర్గీయులు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన కూడా తెలిపారు..

### రూ.30 లక్షల లావాదేవీల నేపథ్యంలో ఈ ఘాతుకం..

పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం.. మృతుడు నేమారాం చౌదరికి ఎ-1 సయ్యద్ ఉజ్జమాన్ ఖాస్మితో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి. సుమారు రూ.30 లక్షల పెట్టుబడి డబ్బులకు సంబంధించి ఇద్దరి మధ్య వివాదం నెలకొన్నట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో చౌదరిని నమ్మించి ఇంటి నుంచి బయటకు రప్పించిన ఎ-1, మరో నిందితుడు ఎ-2తో కలిసి హత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆల్వాల్ నుంచి సుమారు రూ.25 లక్షల నగదుతో వచ్చిన చౌదరిని నిందితులు ఆటోలో తీసుకెళ్లినట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు.. పూజలు నిర్వహిస్తామని నమ్మించి యాచారం ప్రాంతంలోని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి, గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని ముళ్ళ పొదల్లో పడేసి, నేరానికి సంబంధించిన ఆధారాలను చెరిపివేసే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. చౌదరి సెల్‌ఫోన్‌ను షామీర్‌పేట చెరువులో పడేసినట్లు కూడా దర్యాప్తులో గుర్తించామని పేర్కొన్నారు..

### సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో కేసు ఛేదించిన పోలీసులు..

ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు ఎనిమిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, ఇతర సమాచారాన్ని విశ్లేషిస్తూ నిందితుల కదలికలను గుర్తించారు. దర్యాప్తులో లభించిన ఆధారాల ఆధారంగా ఎ-1 సయ్యద్ ఉజ్జమాన్ ఖాస్మి, ఎ-2 షేక్ పటు అలియాస్ హమీద్‌లను అదుపులోకి తీసుకున్నారు.. నిందితుల నుంచి ఎ-1 వద్ద రూ.1 లక్ష, ఎ-2 వద్ద రూ.80 వేల చొప్పున మొత్తం రూ.1.80 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు రెండు స్మార్ట్‌ఫోన్లు, నేరానికి ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి తెలిపారు.. ఈ కేసు దర్యాప్తులో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందితోపాటు స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్‌వోటి) బృందాలు పాల్గొన్నాయి. సీసీటీవీ పరిశీలన, సాంకేతిక విశ్లేషణతో పాటు ఇతర ఆధారాలను సమన్వయం చేస్తూ కేసును ఛేదించినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు..

# భారత్, జపాన్‌ల మధ్య దీర్ఘకాలిక స్నేహబంధం

-3 పేజి తరువాయి

రంగాల్లో విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు భారత్, జపాన్‌ల మధ్య అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. జపాన్‌తో తెలంగాణ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. భారత్, జపాన్‌ల మధ్య కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇప్పటికే 169 జపాన్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తుండటం ఇరుప్రాంతాల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలకు నిదర్శనమన్నారు. తెలంగాణ విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మియోషి సిటీ పప్పెట్ షో, ఇకబెనా ఫ్లవర్ షో, బొన్సాయి మొక్కల ప్రదర్శనలను అతిథులు ప్రారంభించారు. కార్యక్రమంలో హిరోషిమా ప్రిఫెక్చర్ అసెంబ్లీ ఛైర్మన్ తుకాషి నకమోటో, జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకాహషి, హిరోషిమా వైస్ గవర్నర్ తోరు యోషిమత్సు, మియోషి నగర డిప్యూటీ మేయర్ తెరువో యమజాకి, హైదరాబాద్ జపనీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫురుటా, నారా జపాన్ హబ్ వ్యవస్థాపకుడు డా.బి.రామభద్ర, సహ వ్యవస్థాపకుడు బి.నాగనాథ్ పాల్గొన్నారు.




- గాజులరామారం లోని వోక్షిత ఎంక్లేవ్-2 కాలనీ ప్రవేశ ద్వారం ప్రారంభ వేడుకలు..
- అభివృద్ధికి ఐక్యతే పునాది అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి..
- ఆర్చ్ నిర్మాణానికి కాలనీవాసుల చందాలతో సగం నిధులు..
- మరో సగం వ్యయాన్ని భరించిన తత్వ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం..
- కాలనీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఆర్చ్ ఏర్పాటు..
- కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధ్యమే.. అభివృద్ధి అందరి బాధ్యత..
- అసోసియేషన్ సభ్యుల కృషికి కాలనీవాసుల అభినందనలు..
- అసోసియేషన్ సభ్యులను- తత్వ పాఠశాల యాజమాన్యాన్ని సత్కరించిన నివాసితులు..



గాజులరామారంలో వోక్షిత ఎంక్లేవ్ ప్రవేశ ద్వారం (కమాన్) ప్రారంభం..

# ఐకమత్యమే బలం..! సమిష్టి కృషే అభివృద్ధికి మార్గం..!

## వోక్షిత్ ఎంక్లేవ్ ఫేజ్-2లో ఘనంగా ప్రవేశ ద్వారం కమాన్ ప్రారంభం..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, అక్టోబర్ 11:** కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చని, ఐక్యతతో ముందుకు సాగితే ఏ కాలనీ అయినా అభివృద్ధి పథంలో పయనిస్తుందని, గాజులరామారం లోని వోక్షిత్ ఎంక్లేవ్ ఫేజ్-2 కాలనీ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.. కాలనీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే సంకల్పంతో అసోసియేషన్ సభ్యులు, నివాసితులు సమిష్టిగా కృషి చేసి ప్రవేశ ద్వారం కమాన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమని వారు తెలిపారు.. తత్వ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం కాలనీవాసుల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. వోక్షిత్ ఎంక్లేవ్ ఫేజ్-2 కాలనీ ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన ఆర్చ్‌ను ఆదివారం తత్వ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసుల సమక్షంలో ప్రారంభించారు. కాలనీకి వచ్చే వారికి స్వాగతం పలికే విధంగా ఉందని అన్నారు.. కాలనీకి స్పష్టమైన గుర్తింపు కల్పించడంతో పాటు, కాలనీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఈ ఆర్చ్‌ను ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు..



కమాన్ ప్రారంభోత్సవంలో తత్వ యాజమాన్యం, కాలనీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యాదర్శులు..

## సమిష్టి సహకారంతో ఆర్చ్ నిర్మాణం..

కమాన్ నిర్మాణానికి అయిన మొత్తం వ్యయంలో సగభాగాన్ని కాలనీవాసులు తమ చందాల రూపంలో సమకూర్చుకోగా, మిగిలిన సగభాగాన్ని స్థానిక తత్వ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం భరించినట్లు అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు.. కాలనీ అభివృద్ధి కోసం నివాసితులు స్వచ్ఛందంగా ముందుకు రావడం, పాఠశాల యాజమాన్యం కూడా బాధ్యతగా సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. పరస్పర సహకారం, సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఇతర కాలనీలకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు..

## ఐక్యతే అభివృద్ధికి బాట..

ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి అనేది ఒక్కరిద్దరి బాధ్యత కాదని, ప్రతి నివాసి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు ఒకే లక్ష్యంతో కలిసికట్టుగా పనిచేస్తే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాన్నైనా విజయవంతంగా పూర్తి చేయవచ్చని తెలిపారు.. చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి, కాలనీ ప్రయోజనాల కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు.. కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పరిసరాల అభివృద్ధి, నివాసితులకు మెరుగైన వసతులు అందించడం వంటి అంశాల్లో అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. కాలనీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ఆర్చ్ నిర్మాణం, సమిష్టి కృషికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు..

## అసోసియేషన్ సభ్యుల కృషికి అభినందనలు..

కాలనీ అభివృద్ధి కోసం చొరవ తీసుకొని, నివాసితులను సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అసోసియేషన్ సభ్యులను కాలనీవాసులు అభినందించారు. తత్వ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం అందించిన ఆర్థిక సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.. వారందరిని కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.. ప్రజల భాగస్వామ్యం, సంఘటిత కృషి ఉంటే కాలనీని మరింత అభివృద్ధి పథంలో నడిపించవచ్చని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించిందని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీందర్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, తత్వ గ్లోబల్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు..






కాలనీలో కమాన్ ప్రారంభోత్సవం అనంతరం.. కాలనీ వాసులతో..

# చంద్రపురి కాలనీ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రాహుల్ కదం

నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



హైదరాబాద్ పెన్ పవర్:

చంద్రపురి కాలనీ డివిజన్ ఎస్సీ అధ్యక్షుడిగా కదం రాహుల్ నియామకమయ్యారు.డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అర్హులకు అందే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.అందరూ కలిసికట్టుగా ఉండి రాబోయే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపు కోసం ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు.రాహుల్ మాట్లాడుతూ నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తో పాటు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గడ్డం శ్రీనివాస్,ఏ బ్లాక్ అధ్యక్షులు మాట్లా శ్రీనివాస్,మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బల్లి శ్రీనివాస్, మాట్లా వినయ్ కుమార్, వెంకటేశ్,భాస్కర్, సోమెష్ చారి,కాలేశా, రఫీక్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు



హైదరాబాద్ పెన్ పవర్:

కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి

16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్‌లో ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన దుర్గామాత ఉత్సవ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గామాత ఆశీస్సులు పొందారు. అనంతరం శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

# 70 మ్యూల్ అకౌంట్లతో సైబర్ మోసాలు..
# హైదరాబాద్‌లో ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ పెన్ పవర్: సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్లు) సరఫరా చేస్తూ భారీ మోసాలకు సహకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు అందించిన సుమారు 70 మ్యూల్ అకౌంట్ల ద్వారా దేశవ్యాప్తంగా 450 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని, వీటిలో రూ.60 నుంచి 70 కోట్ల వరకు లావాదేవీలు జరిగాయని పోలీసులు ఆదివారం వెల్లడించారు. రామాంతపూర్‌కు చెందిన గుమ్మ రమేశ్ (39), ముదలె అనిల్ (19) అనే ఇద్దరిని నిందితులుగా గుర్తించారు.ఫేస్‌బుక్ ద్వారా పాత రూపాయి నోటుకు రూ.45 లక్షలు ఇస్తామని నమ్మించి, ఓ బాధితుడి నుంచి రూ.7,93,351 వసూలు చేసిన మోసంపై అందిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో భాగంగా దర్యాప్తు చేయగా ఈ భారీ నెట్‌వర్క్ గుట్టు రట్టయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐటీ చట్టంలోని సెక్షన్లు 66జ, 66ఐ లతో పాటు బీఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించినట్లు సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ డీసీపీ ఎస్. చైతన్య కుమార్ తెలిపారు. తమ సంపాదన సరిపోకపోవడంతో, సులభంగా డబ్బు సంపాదించేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు నిందితులు చెప్పారన్నారు.ప్రధాన నిందితుడు రమేష్ గతంలో కర్ణాటకలోని బీదర్‌లో నివసించి, ఆర్థిక ఇబ్బందులతో హైదరాబాద్‌కు వచ్చి క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సైబర్ నేరగాళ్లతో పరిచయాలు పెంచుకున్నాడు. పరారీలో ఉన్న మరో నిందితుడితో కలిసి రామాంతపూర్ పరిసరాల్లోని విద్యార్థులు, డెలివరీ పార్ట్‌నర్లకు కమిషన్ ఆశ చూపి, వారి పేర్లతో బ్యాంకు ఖాతాలు తెరిపించాడు. ఇలా సేకరించిన దాదాపు 70 అకౌంట్లకు సంబంధించిన పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను హరియాణాలోని సైబర్ నేరగాళ్లకు కొరియర్ ద్వారా పంపేవాడు. రెండో నిందితుడైన అనిల్, రమేశ్ నుంచి కమిషన్ తీసుకుని మూడు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి, వాటి వివరాలను అతనికి అందజేశాడు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుడితో పాటు ప్రధాన సైబర్ ముఠా కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు. ప్రారంభం

- జ్యోతి ప్రజ్వలన చేసి నవరాత్రుల ప్రారంభించిన
- శాసనసభ్యులు. గౌ .. నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు



హైదరాబాద్ పెన్ పవర్:

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో 2026 పరాభవ నామ సంవత్సర శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా ప్రారంభింపబడ్డాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన జరిపారు. అమ్మవారు అనుగ్రహించిందన్న సూచన రాగానే గణపతి పూజ, పుణ్యాహవాచనం నిర్వహించిన పిమ్మట అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, పంచోదకాలు, ఔషదులు, వృక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలు ఇత్యాది పలు విధములైన వస్తు సంభారములతో రెండు గంటల పాటు సాగిన ఈ అమ్మవారి అభిషేకం ఒక అమితమైన అనందాన్ని కలిగించింది. అనంతరం నవరాత్రులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గౌ॥ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ దంపతులకు ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ రోజ భేరీపూజ జరిపిన అనంతరం ఉత్సవాల ధ్వజారోహణం జరిపారు. అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి ఆరాధించిన పిమ్మట నవరాత్ర యాగంలో మొదటి రోజుకు విహితమైన వరాహ పురాణాంతర్గత నవదుర్గా క్రమాన్ని అనుసరించి అమ్మవారికి ఉదయం శైలపుత్రీ క్రమంలోనూ సాయంకాలం బోధాయనోక్త వైదికాగమ సూత్రాన్ననుసరించి సాయంకాలం యోగనిద్రాదుర్గా క్రమంలో పూజారాధనలు జరిపి ఉ దయం అమ్మవారిని ఉదయం వృషభ వాహనం మీద సాయంకాలం మృగవాహనం మీద ఊరేగించారు. వృషభవాహన సేవ మీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన చంచలత్వాన్ని వీడి మనస్సు సాధనలో నిమగ్నమై సాధకుడి సాధన సక్రమంగా సాగుతుందని భద్రకాళి శేషు తెలిపారు. అట్లే బాలాత్రిపురసుందరి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులకు కుండలినీ శక్తి జాగృతమై సాధనకు ఆటంకం కలిగిస్తున్న అసురీ శక్తులను దూరం చేస్తుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకులకు సకలార్థసిద్ధి కలుగుతుంది. నవదుర్గలలో మొదటి అవతారమైన శైలపుత్రియొక్క మహిమలు, శక్తులు అనంతములు. మొదటి దినమున యోగులు ఉపాసన ద్వారా మనస్సును మూలాధార చక్రమున స్థిరపరుస్తారు. దీనితోటే వారి యోగ సాధనములు ఆరంభమౌతాయి. యోగనిద్రా దుర్గా ఆరాధన వల్ల మనిషికి అజాణజ్యము తొలగిపోయి కుండలినీ శక్తి జాగృతమౌతుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకుడికి ఈ లోకంలో తిరుగుండదు. నవరాత్ర ఉత్సవమలలో ఈ రోజు ఉభయదాతలైన ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ బాసాని విశ్వపకాష్- శోభ దంపతులు, డా॥ బాసాని సాయివీక్షిత్ రాజ్- డా॥ నిహంతి దంపతులు, శ్రీ బాసాని కావ్యత్, విహాష్ రాజ్, హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ దొంతుల కృష్ణారెడ్డి-సుధా దంపతులు, ప్రఫుల్రాజ్ సింగ్, నీలం సింగ్, శ్రీ తోట కిరణ్ కుమార్-కీర్తి దంపతులకు పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదపారాయణం మరియు మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శతచండీ యాగం, మహారుద్రయాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మీయాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతీ యాగం నిర్వహించుటకు దాతలచే యాగ సంకల్పం చేయించి యాగములు ప్రారంభించారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా॥ సత్యశారదా దేవీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.. మరియు పలువురు న్యాయమూర్తులు కూడా దర్శించుకున్నారు.అమ్మవారికి ప్రతినిత్యం నిర్వహించే అన్నదానం గూర్చి హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ పొన్నలూరి వెంకటసుబ్రహ్మణ్యం రాజ్యలక్ష్మి దంపతులు సుమారు 1,50,000/- ల వ్యయంతో వంట పాత్రలు ఖరీదు చేసి దేవస్థానమునకు ఈవో సమక్షంలో అందజేయుట జరిగినది.

## బాచుపల్లిలో దుర్గామాతను దర్శించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి......



హైదరాబాద్ పెన్ పవర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోంగుల నవీన్ ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో మొదట్టి రోజు బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చీట్ల దివాకర్, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి..

హైదరాబాద్ పెన్ పవర్:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని లెక్చరర్స్ కాలనీ డివిజన్‌లోని మహా గాయత్రి కాలనీలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మనకున్న అనుబంధానికి ప్రతీక అని అన్నారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని పేర్కొన్నారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఇలాంటి గొప్ప పండుగలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు



నింపాలని, తెలంగాణ ఆడపడుచులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు దేవ్‌సింగ్, ప్రధాన కార్యదర్శి మాలిగ లింగం కురుమ, ఇతర కాలనీ నాయకులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## చిన్నారి అబ్దుల్ రహమాన్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు






హైదరాబాద్ పెన్ పవర్:

చిలకలూరిపేట పట్టణములోని 6వ వార్డ్ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ షేక్ నాగూర్ సుభాని కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకలు ఎన్టీఆర్ కాలనీలోని వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై , చిన్నారి అబ్దుల్ రహమాన్ ను ఆశీర్వదించి , కేకు తినిపించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి....

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్....




హైదరాబాద్ పెన్ పవర్:

)తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీలో ఇటీవల జరిగిన కార్మిక సంఘాల ఎన్నికల్లో జీడిమెట్ల డిపో నుంచి బరిలోకి దిగిన ఎంప్లాయిస్ యూనియన్ - ఈఎంయూ - ఎన్ఎంయూ కూటమి ప్రత్యర్థి కూటమి అయినా ఈడబ్ల్యూయూ - టిడబ్ల్యూయూ - ఐఎన్టియుసి కూటమిపై 68 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా జలిగం రాకేష్ గౌరవ అధ్యక్షులుగా గెలిచారు.

ఈ సందర్భంగా ఈరోజు ఉదయం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జీడిమెట్ల డిపోకు చెందిన ఎంప్లాయిస్ యూనియన్ - ఈఎంయూ - ఎన్ఎంయూ కూటమి సభ్యులు గౌరవాధ్యక్షులు జలిగం రాకేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ....కార్మిక సంఘాల ఎన్నికలలో గెలుపు కార్మికుల సంక్షేమం పట్ల నూతన కమిటీ సభ్యులపై మరింత బాధ్యతను పెంచుతుందని, కార్మిక సంక్షేమం విషయంలో నూతన కమిటీకి నావంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన జలిగం రాకేష్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రెటరీ కోల రాజేష్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రాపోలు, బాబు, అధ్యక్షులు జ్ఞానేశ్వర్, జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సభ్యులు పాషా, అంకం రావు, బిఎల్.నారాయణ, మహిళా నాయకురాలు క్రిష్ణా భాయ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భవ్యమైన ఆలయాన్ని నిర్మిస్తాం : కుర్వ శ్రీశైలం

**హైదరాబాద్ పెన్ పవర్:** పట్టణ పరిధిలోని ఏనుగొండ శ్రీ చంద్ర కాలనీలో భవ్యమైన ఆలయాన్ని నిర్మించనున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ కుర్వ శ్రీశైలం తెలిపారు. స్థానిక ఏడవ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల స్థానికుల అభీష్టం మేరకు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం శ్రీ చంద్ర కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ నూతన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా సత్తయ్య, నారాయణ, సుదర్శన్, అధ్యక్షుడిగా మేకల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా సి. సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా వెంకటేష్, తదితర కార్యవర్గ సభ్యులతో పాటు ప్రచార కార్యదర్శిగా గుమ్ముడాల చక్రవర్తి గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సీజేపీ నిరసనలు.. 7వేలమందికి పైగా అరెస్ట్.. అందులో బీజేపీ నేత కూతురు?

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వేదికగా చేపట్టిన నిరసనలు తీవ్ర ఉత్కంఠకు దారితీస్తున్నాయి. ఎన్నికల సంఘం వ్యవహారశైలి, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో పోలీసులు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. నిరసనల్లో పాల్గొనేందుకు వస్తున్న ఆందోళనకారులను అడ్డుకోవడంతో పాటు పలువురిని అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పటివరకు ఢిల్లీ పోలీసులు 7 వేల మందికి పైగా నిరసనకారులను అరెస్టు చేసినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అయితే ఈ సంఖ్యపై అధికారిక ధ్రువీకరణ అవసరం ఉంది. మరోవైపు నిరసనల తీవ్రత రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

**మోదీ సర్కారుపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు**

ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆరెస్సెస్‌తో తాను దశాబ్ద కాలానికి పైగా పోరాడుతున్నానని పేర్కొన్నారు. తన ప్రత్యర్థుల ఆలోచనా విధానాన్ని, రాజకీయ వ్యూహాలను పూర్తిగా అర్థం చేసుకున్నానని వ్యాఖ్యానించారు. వారి ప్రధాన లక్షణం పిరికితనమని విమర్శించారు. మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌లను లక్ష్యంగా చేసుకుని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాల్లో వారిపై ఒత్తిడి పెరుగుతోందని అన్నారు. ఎంతమంది పోలీసులను పిలిపించినా 10 వేల మంది, 20 వేల మంది, 50 వేల మంది పోలీసులను మోహరించినా తమ పోరాటం ఆగదని రాహుల్ స్పష్టం చేశారు. నాయకులను, యువతను, చివరకు అందరినీ అరెస్టు చేసినా వెనక్కి తగ్గబోమని హెచ్చరించారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం సాగుతున్న పోరాటంలో ప్రతిపక్షం వెనుకడుగు వేయబోదని ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**బీజేపీ మాజీ ఎమ్మెల్యే కుమార్తె అరెస్టు**

ఇదిలా ఉండగా సీజేపీ నిరసనల సందర్భంగా బీజేపీ మాజీ ఎమ్మెల్యే విక్రమ్ సింగ్ కుమార్తె యశస్వినీ రాజేను పోలీసులు అదుపులోకి తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలోని బంగ్లా సాహిబ్ పార్క్ వద్ద కూర్చున్న తనను పోలీసులు అదుపులోకి తీసుకుని కేశవ్‌పురం పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆమె సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఫొటోను పోస్టు చేశారు. యశస్వినీ రాజే మొదటి నుంచీ విద్యార్థుల ఉద్యమాలకు మద్దతు తెలుపుతున్నారు. గతంలో నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లోనూ ఆమె పాల్గొన్నట్లు సమాచారం. బీజేపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కుమార్తెనే నిరసనల సందర్భంగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**మరింత ముదిరే రాజకీయ పోరు?**

ఢిల్లీలో నిరసనకారులపై పోలీసుల చర్యలు, రాహుల్ గాంధీ వ్యాఖ్యలు, యశస్వినీ రాజే అదుపులోకి తీసుకున్న ఘటనతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. నిరసనలను నియంత్రించేందుకు పోలీసులు ప్రయత్నిస్తుండగా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ పేరుతో ఆందోళనలను కొనసాగించాలని ప్రతిపక్ష నేతలు పిలుపునిస్తున్నారు. ఈ పరిణామాలు కేంద్ర ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు మధ్య రాజకీయ ఘర్షణను మరింత తీవ్రం చేసే అవకాశముంది. నిరసనకారుల సంఖ్య, అరెస్టులపై అధికారిక వివరాలు, తదుపరి పోలీసుల చర్యలు ఎలా ఉంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# బీజేపీకి ముందు నుయ్యి...వెనక గొయ్యి !



**హైదరాబాద్ పెన్ పవర్:** అదేంటో రాజకీయం అలాగే ఉంటుందేమో. మహా సముద్రాలను ఈదిన వాడు పిల్ల కాలువలో పడి కొట్టుకుపోయాడు అని ఒక ముతక సామెత ఉంది. దేశం మొత్తాన్ని బీజేపీ జయించేస్తోంది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా నరేంద్ర మోడీకి తరగని ఆదరణ దక్కుతోంది. భారత్ మాట ఈ రోజు ప్రపంచం వింటోంది అన్న భావనను అయితే బీజేపీ కల్పించింది. కానీ ఇంట్లో ఈగల మోత మాత్రం తప్పడం లేదని సెటైర్లు వచ్చి పడుతున్నాయి. బీజేపీకి ఒక్కో ఉద్యమం ఒక్కో అనుభవంగా ఉంటోంది. పార్లమెంట్ లో మెజారిటీ బాగానే ఉంది. అక్కడ నిర్ణయాలకు ఎదురు లేదు, సభలో అంతా తాము చెప్పినట్లుగా సాగుతోంది. కానీ విపక్షాల వీధి పోరాటాలు మాత్రం బీజేపీని గుక్క తిప్పుకోనీయకుండా చేస్తున్నాయి అంటున్నారు.

**సాగు చట్టాలతో :**

ఇక 2022లో అందరికీ గుర్తు ఉండే ఉంటుంది. సాగు నీటి చట్టాలను మూడు బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేసింది. అయితే వాటిని రద్దు చేసి తీరాల్సిందే అని రైతులు అంతా ఆందోళన రోజుల తరబడి చేశారు. ఢిల్లీలోనూ సరిహద్దులలోనూ సాగిన ఈ అతి పెద్ద ఉద్యమం బీజేపీని తొలిసారి కదిలించింది. వరసగా పార్లమెంట్ సమావేశాలు అన్నీ ఈ ఆందోళనల మధ్య కరిగిపోయిన నేపథ్యంలో బీజేపీ చివరికి సాగు చట్టాలను ఉప సం హరించుకుంది. అలా ఆ ఆందోళనకు ఫుల్ స్టాప్ పడింది. అయితే అది దేశవ్యాప్త ఉద్యమంగా రూపు దాల్చలేదు.

**జంతర్ మంతర్ మహిమతో :**

కానీ ఈ ఏడాది మాత్రం సీజేపీ అన్న సోషల్ మీడియాలో పుట్టి జెన్ జీ యూత్ సపోర్టు తో గ్రౌండ్ లోకి దిగి ఫౌండేషన్ లేకుండానే రోజుల తరబడి జంతర్ మంతర్ వద్ద చేసిన వినూత్న తరహా ఉద్యమానికి కేంద్రం ఏకంగా తగ్గాల్సి వచ్చింది. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అంతటి ప్రముఖ నాయకుడు రాజీనామా సమర్పించి వెను తిరగాల్సి వచ్చింది. అంటే బీజేపీకి జెన్ జీ సవాల్ ని ఏ రేంజిలో చూపించిన ఉద్యమం సీజేపీ చేపట్టిందో అర్థం అవుతుంది. మొత్తానికి కేంద్ర మంత్రి రాజీనామాతో అంతా సర్దుకుందని ఇక జెన్ జీ తో డైరెక్ట్ కనెక్షన్ పెట్టుకుని ముందుకు సాగవచ్చు అని బీజేపీ వ్యూహకర్తలు ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నారు. అయితే అనూహ్యంగా మరో ఇష్యూతో సీజేపీ చలో జంతర్ మంతర్ అంటూ దూసుకొచ్చింది.

**జ్ఞానేశ్ రాజీనామా కోసం :**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి అంటూ సీజేపీ జంతర్ మంతర్ వద్ద ఉద్యమించేందుకు రెడీ అయింది. అయితే అక్టోబర్ 10న జరిగే ఈ ఉద్యమాన్ని పోలీసుల బలగంతో చాలా వరకూ కేంద్రం విజయవంతంగా అడ్డుకోగలిగింది. అయితే తాము ఇంకా తగ్గేది లేదని ఈ రోజు కాకపోతే మరో రోజు ఉద్యమిస్తామని సీజేపీ నేతలు చెబుతున్నారు. తాము ఎక్కడికీ వెళ్లలేదని ఉద్యమానికి ముహూర్తాలు ఉండవని కూడా అంటున్నారు. ఇక్కడే బీజేపీ పెద్దలకు ఏమి చేయాలో అర్థం కాలేదు, ఒకసారి కాబట్టి ఇంటర్నెట్ రవాణా వంటి సదుపాయాలని నియంత్రించి మరీ సీజేపీ దూకుడుకు బ్రేకులు వేయగలిగింది. వాళ్ళు మళ్లీ మళ్లీ వస్తే జంతర్ మంతర్ వద్దకు ఒక్కసారిగా చేరితే అపుడు ఝక్కడ తిష్ట వేసిన వారిని కదపడం కష్టం అన్నది జూలైలో జరిగిన ఉద్యమం నిరూపించింది కూడా. అందుకే బీజేపీ పెద్దలకు ఇపుడు ఏమీ పాలు పోవడం లేదని అంటున్నారు.

**నాడు ఓకే అన్నది రైటేనా :**

ఈ మాట ఇపుడు బీజేపీ పెద్దలకు గుర్తుకు వస్తోంది. కేంద్ర మంత్రిని ఆనాడు రాజీనామా చేయించడం వ్యూహాత్మకమైన తప్పు అని ఇపుడు గ్రహిస్తున్నారని అంటున్నారు. ఆనాడే గట్టిగా నిలబడి ఉంటే ఈ రోజున సీఈసీ రాజీనామా అంటూ సీజేపీ జనం ముందుకు జంతర్ మంతర్ వద్దకూ వచ్చేది కాదని అంటున్నారు. ఒక రాజీనామా చేయించామని రెండవది మూడవది అని డిమాండ్లు పెడుతూ వస్తూంటే బీజేపీ పెద్దలు దీనిని ఎలా ఎదుర్కోవాలో తెలియక సతమతం అవుతున్నారని అంటున్నారు. ఈసారి కూడా తగ్గితే మాత్రం ఇక మోడీ రాజీనామాకే ముచ్చటగా మూడవసారి జంతర్ మంతర్ అంటారని కూడా అనుమానిస్తున్నారు. అయితే గట్టిగా నిలబడితే ఈ ఉద్యమాలను ఎలా నియంత్రించడమో కూడా అర్థం కాని పరిస్థితి ఉందని అంటున్నారు. వారూ వీరు అని కాకుండా చాలా వర్గాలు వస్తున్నాయి. వ్యక్తులు సమూహంగా వచ్చి ఉద్యమిస్తున్న నేపథ్యం ఉంది. దీంతో ఈ తరహా ఉద్యమాలను కంట్రోల్ చేయడం కష్టమే అంటున్నారు. దీంతో బీజేపీకి ముందు నుయ్యి వెనక గొయ్యి అన్నట్లుగా పరిస్థితి ఉందని అంటున్నారు.

# కమిషన్లకు చట్టబద్ధమైన అధికారాల కోసం రాజ్యాంగ సవరణ జరగాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఎన్‌ఫోర్స్ బుల్ (అమలు చేయగలిగే) అధికారాలు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ జరగాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కేవలం విచారణలు జరిపి ప్రభుత్వాలకు సిఫార్సులు చేసే స్థాయిలో కాకుండా, కమిషన్లు ఇచ్చే ఆదేశాలు అమలయ్యేలా చట్టబద్ధమైన అధికారాలు ఉండాలని పేర్కొన్నారు. ఇందుకోసం ఎమ్మెల్యేలు, ఎంపీలు పోరాటం చేయాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి మాతంగి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కవిత పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్లతో పాటు మహిళా, మానవ హక్కుల, బాలల కమిషన్లకు కూడా సమర్థవంతమైన అధికారాలు లేవని ఆమె అభిప్రాయపడ్డారు. ఎస్సీలపై వివక్ష, దోపిడీ, అణచివేత, అత్యాచారాలు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి అవసరమని అన్నారు. తెలంగాణలోనూ ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేయాలన్నది తన ప్రధాన డిమాండ్ అని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేస్తామని, అప్పటివరకు ఈ డిమాండ్‌పై పోరాటం



కొనసాగిస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు రాజకీయ నాయకులు చైర్మన్లుగా ఉండాలా, రిటైర్డ్ న్యాయమూర్తులు ఉండాలా అన్నదానికంటే కమిషన్లకు ఎలాంటి అధికారాలు ఉన్నాయన్నదే ముఖ్యమని కవిత అన్నారు. ప్రజల బాధలను అర్థం చేసుకుని స్పందించే వ్యక్తి చైర్మన్‌గా ఉండాలని, కమిషన్లలో అన్ని రంగాలకు చెందినవారికి ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాల సమస్యలు, బాధలు తెలిసినవారికి సభ్యులుగా అవకాశం ఉండాలని పేర్కొన్నారు. కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా, సెబీ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలకు ఉన్న అధికారాలను ఎస్సీ, ఎస్టీ కమిషన్లకూ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు అన్ని కమిషన్లకు సమర్థవంతమైన అధికారాలు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ సాధించే దిశగా అందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జస్టిస్ చంద్ర కుమార్, ప్రొ. ముత్తయ్య, తులసి దాస్, పిఎం రాజు, యాదగిరి, చైతన్య పాల్గొన్నారు.

# కేసీఆర్ దూరదృష్టే కామారెడ్డి అభివృద్ధికి పునాది



**హైదరాబాద్ పెన్ పవర్:** కామారెడ్డి జిల్లా ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ కేసీఆర్ దూరదృష్టితో చేసిన కృషియే నేటి అభివృద్ధి ఫలాలని అన్నారు. 10 జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చి ప్రజల కష్టాలు తీర్చిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. కరెంటు కోతల తెలంగాణకు 24 గంటల కరెంటు ఇచ్చి కనురెప్పపాటు కూడా కరెంటు పోకుండా కాపాడిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. మేనిఫెస్టోలో పెట్టకుండానే రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలు పెట్టి పేదలను ఆదుకున్నారని తెలిపారు. నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారంతా పేదలేనని, డబ్బులు పోగేసుకుని ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ సాధించారని అన్నారు. కామారెడ్డి గంజ్‌లో తెలంగాణ ధూంధాం నిర్వహించి, దానిని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టి ఉద్యమాన్ని ఉధ్రూతలూగించిన ఘనత కామారెడ్డి ప్రజలదన్నారు. తెలంగాణ ఏర్పాటు చేయాలని మొట్టమొదటిసారి బార్ కౌన్సిల్‌లో తీర్మానం చేసింది కామారెడ్డి న్యాయవాదులేనని, వారికి ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో పార్టీని వదిలేసి అధికార కాంగ్రెస్‌లో చేరిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి బీఆర్ఎస్‌లోకి చేర్చుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**కేసీఆర్ పాలనే బాగుండే.. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే**

అనంతరం హన్మంత్ షిండే మాట్లాడుతూ తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ ప్రభుత్వమే బాగుండేదని, అప్పుడు తెలంగాణ ప్రభుత్వంగా ఉండేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆంధ్రా ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. కేసీఆర్ అమలు చేసిన ఏ ఒక్క పథకాన్ని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరిగా అమలు చేయడం లేదన్నారు. మళ్లీ కేసీఆర్‌ను ఎప్పుడు సీఎం చేద్దామా అనే కసి ప్రస్తుతం ప్రజల్లో ఉందని, ఆ అవకాశం కోసం ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజాపాలన సౌలభ్యం కోసమే కొత్త జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశారన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో కొత్తగా మూడు మండలాలు ఏర్పాటు చేయడంతో పాటు, 102 గ్రామ పంచాయతీలు ఉండగా, 66 నూతనంగా ఏర్పాటు చేసుకుని 168 గ్రామ పంచాయతీలుగా పెంచుకోవడం జరిగిందన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారులను, కళాకారులను, జర్నలిస్టులను జ్ఞాపికలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

# చిన్న శ్రీనుకు చిన్న పదవినా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆయనను అంతా చిన్న శ్రీను అని పిలుస్తారు కానీ రాజకీయంగా చూస్తే పెద్ద శ్రీను కిందనే లెక్క. దశాబ్దాల పాటు కాంగ్రెస్ వైసీపీలో పనిచేసి సీనియర్ నేతలలో ఒకరిగా ఉన్న మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీనుకు విజయనగరం జిల్లా వ్యాప్తంగా రాజకీయంగా పట్టు ఉంది. ఆయన వ్యూహాలను ఎవరూ తేలికగా తీసుకోలేరు. అలాంటి చిన్న శ్రీను వైసీపీకి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు బ్యాక్ బోన్ గా ఉండేవారు. ఆయన గత నెలలో అనూహ్యంగా ఫ్యాన్ నీడ నుంచి బయటపడి సైకిలెక్కేశారు. ఆనాడు ఆయన గురించి చాలా చర్చనే సాగింది. చిన్న శ్రీనుకు టీడీపీలో భారీ ఆఫర్ ఉందని కూడా చెప్పుకున్నారు. ఆయనే కాబోయే మంత్రి అని కూడా ప్రచారం చేసేశారు.

**కట్ చేస్తే మరి :**

ఎమ్మెల్సీగా ముందు చాన్స్ ఇచ్చి ఆనక మంత్రిగా చేస్తారు అన్నది పుకార్లుగానూ షికారు చేశాయి. నిజానికి చిన్న శ్రీనుకు ఆ పదవులను చేపట్టే అనుభవం సామర్థ్యం ఉందని కూడా చెప్పాలి. ఆయన జిల్లా పరిషత్ చైర్మన్ గా అయిదేళ్ళు పనిచేశారు. విజయనగరం జిల్లా వైసీపీలో ముఖ్య పాత్ర పోషించి అనేక మంది ఎమ్మెల్యేల విజయం వెనక ఉన్నారు. కాబట్టి మంత్రిగా ఆయనకు అవకాశం ఇచ్చినా అర్హుడే అని అనుకున్నారు కానీ కట్ చేస్తే ఆయనకు చిన్న పదవి దక్కింది అన్న అసంతృప్తి అయితే ఆయన అనుచరులలో ఉంది అరకు పార్లమెంట్ నియోజకవరం అబ్జర్వర్ గా చిన్న శ్రీనుని పార్టీ నియమించింది. నిజానికి ఇది చిన్న శ్రీను స్థాయికి చిన్న పదవి అని ఆయన అభిమానులు మధనపడుతున్నారని అంటున్నారు.

**వైసీపీతో పోల్చుకుంటూ :**

ఇక చిన్న శ్రీను వైసీపీని వీడేటపుడు అక్షరాలా అయిదు పదవులలో ఉన్నారని లిస్ట్ చదువుతున్నారు. ఆయన వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, భీమిలీ నియోజకవర్గం వైసీపీ ఇంచార్జిగా, రాష్ట్ర వైసీపీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శిగా, ఉత్తరాంధ్రా నాయకుడిగా వ్యవహరించేవారు అని గుర్తు చేస్తున్నారు. అలాంటి ఆయన టీడీపీలో చేరితే ఉత్తరాంధ్రా కన్వీనర్ పోస్టు ఇస్తారని లేదా విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి కట్టబెడతారు అని అనుచరులు భావించారని అంటున్నారు. ఎన్నో ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అవుతున్నాయని వాటిలో ఒకటి ఆయనకు ఇచ్చి ఆ మీదట మంత్రిని కూడా చేయవచ్చు అని ఊహించారని అంటున్నారు. మరి వైసీపీలో అన్ని పదవులు వదులుకుని వచ్చిన చిన్న శ్రీనుకు తగిన హోదా దక్కలేదని అనుచరులు మధన పడుతున్నారని టాక్ నడుస్తోంది.

**వెయిట్ చేస్తేనే :**

అయితే ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంప్ చేశాక ఎంతటి సీనియర్ నేత అయినా అక్కడ కొత్త వారి కిందనే లెక్క అని అంటున్నారు. పైగా వలస వచ్చిన నేతలను అంతవరకూ ఉన్న వారు కూడా వేరేగానే చూస్తారు. దాంతో అందరితో కలిసి పోవాల్సి ఉంటుంది. అలాగే పార్టీని మరింతగా పటిష్టం చేయడం ద్వారా అధినాయకత్వంతో పాటు స్థానిక నేతల మన్ననలు అందుకుంటే ఆటోమేటిక్ గా పదవులు దక్కుతాయని అంటున్నారు. వేచి ఉండకపోతే ఎక్కడైనా పదవులు రావనే చెబుతున్నారు. అయితే చిన్న శ్రీను మనసులో ఏముందో ఆయన బయటపడడం లేదు, పైగా అనుభవం కలిగిన నేత కాబట్టి వ్యూహాత్మకంగానే వ్యవహరిస్తున్నారు. ఆయనకు నేరుగా టీడీపీ అధినాయకత్వంతోనే కలిసి మాట్లాడే అవకాశం ఉంది కాబట్టి ఆయనకు టీడీపీలో మంచి అవకాశాలే దక్కుతాయని అంటున్న వారూ ఉన్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# జనసేన త్యాగానికి తగిన ప్రాతినిధ్యం దక్కాలి : డిప్యూటీ సీఎం పవన్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** స్థానిక ఎన్నికల సమయంలో జనసేన పార్టీ కార్యకర్తలు, వీరమహిళల త్యాగాలను గుర్తు చేస్తూ డిప్యూటీ సీఎం పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన కార్యకర్తల త్యాగాలను గుర్తించాలని కోరారు. అడవితల్లిబాట 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం, వేములకొండ పంచాయతీ పరిధిలోని రాకోట గిరిశిఖర గ్రామంలో పవన్ పర్యటించారు. అనంతరం అదే పంచాయతీ పరిధిలోని కాకవాడ, రాకోట, సువర్లవాడ, వేములకొండ గ్రామాలను కలిపేలా రూ. 2.29 కోట్ల వ్యయంతో 3.4 కిలోమీటర్ల మేర నిర్మించనున్న రహదారికి శంకుస్థాపన చేశారు. రాకోట గ్రామంలో చింతచెట్టు కింద ఉన్న రచ్చబండ వద్ద గిరిపుత్రులతో 'మాటా-మంతి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. అదేసమయంలో స్థానిక ఎన్నికల విషయంలో డిప్యూటీ సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 15 నుంచి స్థానిక ఎన్నికల సమరం ప్రారంభం అవుతుందనగా డిప్యూటీ సీఎం చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. 2014 ఎన్నికల్లో కూటమి కోసం తాను పనిచేశానని, ఆ సమయంలో ఒక్క కౌన్సిలర్, ఎంపీటీసీ పదవిని కూడా తాము అడగలేదని పవన్ గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో జనసైనికులు, వీర మహిళలు ధైర్యంతో రోడ్డుపైకి వచ్చి పోరాడారని అన్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకుని పదవుల్లో తగిన గౌరవం ఇవ్వాలని కోరారు. నా దేశం బాగుండాలి, నా నేల బాగుండాలని తాను కోరుకుంటానని చెప్పారు. జనసైనికులు కూడా తన మాదిరిగానే పనిచేస్తున్నారని కొనియాడారు. కూటమి నాయకులు అందరికీ మద్దతు ఇచ్చినట్లుగానే జనసేన నాయకులను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించాలని, స్థానిక ఎన్నికల్లో గ్రామాల భవిష్యత్తు కోసం ఆలోచించి ఓటు వేయాలని కోరారు. అడవితల్లి బాట అంటే కేవలం రహదారుల నిర్మాణం ఒక్కటే కాదని, గిరిజనుల జీవితాలను సమూలంగా మార్చే కార్యక్రమమని వ్యాఖ్యానించారు.

ఇక అడవి బిడ్డల కష్టాలు తెలుసుకునేందుకు అరణ్యం మధ్యలోని గిరిశిఖర గ్రామానికి పవన్ వెళ్లారు. సుమారు 350 మంది జనాభా కలిగిన రాకోట గ్రామాన్ని సందర్శించి, గిరిజనుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చింత చెట్టు

కింద కూర్చుని వారితో మమేకమయ్యారు. గిరిజనులు ప్రస్తావించిన సమస్యలపై తక్షణమే స్పందించి, పరిష్కారాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న రాకోట పాఠశాల పునరుద్ధరణకు రూ.20 లక్షలు మంజూరు చేశారు. విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి రూ. 15 లక్షలు మంజూరు చేశారు. హనుమాన్ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేకుల షెడ్డులో కొనసాగుతున్న ఆలయ పరిస్థితిని గమనించిన ఆయన, దేవాదాయ శాఖ సహకారంతో భజన మందిరంగా అభివృద్ధి చేసేందుకు మరో రూ. 20 లక్షలు కేటాయించాలని అధికారులకు సూచించారు.

**సమస్యలకు తక్షణ పరిష్కారాలు**

'మాటా-మంతి' కార్యక్రమంలో రాకోట పరిసర ప్రాంతాలైన వేములకొండ, సువర్లవాడ, డబ్బావలస, తిరుగటిరాళ్లు, కాకవాడ, చిలకవీధి, వెట్టిచెలకలు, సోకులగూడెం తదితర గ్రామాల ప్రజలు

తమ సమస్యలను పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. వాటిపై ఆయన తక్షణమే స్పందించారు. ప్రతి గ్రామానికి అంగన్‌వాడీ కేంద్రంతో కూడిన మండల పరిషత్ పాఠశాల, విలేజ్ హెల్త్ క్లినిక్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ అభివృద్ధి పనుల కోసం వివిధ పథకాల ద్వారా దాదాపు రూ. 5 కోట్లు కేటాయించారు. గిరిజనులు తమ సమస్యలను స్వయంగా ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేయడంతో గిరిపుత్రుల్లో భరోసా నింపారు.

# యోగీ వర్సెస్ అఖిలేష్ ... అయోధ్యలో తేల్చుకుందామా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** అయోధ్య అనగానే భక్తి భావన కలుగుతుంది. శ్రీరాముడి జన్మస్థలంగా దానికి పేరు. రాముడు అక్కడ వెలసిన చోటు అని అంతా ఆధ్యాత్మిక కోణంలో ఆలోచిస్తారు. అలాంటి అయోధ్యలో ఇపుడు రాజకీయ వేడి రాజేస్తున్నారు. ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ఇద్దరూ ఢీ అంటే ఢీ అంటున్నారు. అయోధ్యలో తేల్చుకుందామా అని ఒకరు అంటే సై అని మరొకరు అంటున్నారు. దీంతో 2027 లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఇద్దరూ అయోధ్య వేదికగా ముఖా ముఖీ తలపడేందుకు సిద్ధపడుతున్నారు.

అయోధ్యలో బలమెంత :

ఇదిలా ఉంటే అయోధ్యలో బలం బీజేపీకే ఉంది. వరుసగా రెండు సార్లు ఆ పార్టీ అక్కడ నుంచి గెలిచింది. 2017, 2022 లలో బీజేపీకి చెందిన వేద్ ప్రకాష్ గుప్తా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇంకా చెప్పాలీ అంటే అయోధ్యలో గత యాభై ఏళ్లలో బీజేపీ అత్యధిక సార్లు గెలిస్తే మిగిలిన పార్టీలు అన్నీ ఒకటి రెండు సార్లు మాత్రమే విజయం అందుకున్నాయి. గడచిన ముప్పయి అయిదేళ్ళలో చూస్తే ఒక్కసారి మాత్రమే సమాజ్ వాది పార్టీ గెలిస్తే మిగిలిన అన్ని సార్లూ బీజేపీ అయోధ్యలో గెలిచింది. అందుకే సీఎం యోగి ఆదిత్యనాథ్ అయోధ్య నుంచి తాను పోటీకి రెడీ అని అంటున్నారు.

**సవాల్ చేసిన అఖిలేష్ :**

ఇంతకీ యోగి అయోధ్య నుంచి పోటీకి ఎందుకు సిద్ధపడ్డారు



అంటే మాజీ సీఎం సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సవాల్ కి జవాబుగా అని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో దమ్ముంటే అయోధ్య నుంచి పోటీ చేయాలని అఖిలేష్ సీఎం యోగికి సవాల్ విసిరారు. దానికి కారణం ఉంది. అయోధ్య రామ మందిర్ ట్రస్ట్ లో అక్రమాలు జరిగాయని పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. దాని విషయంలో అయితే విపక్షాలకు ఒక ఆయుధం దొరికింది. ఈ నేపథ్యంలోనే అఖిలేష్ యోగికి సవాల్ చేశారు. అక్కడ పోటీకి దిగితే బీజేపీ సంగతి జనాలు చూస్తారు అన్నదే ఎస్పీ ఆలోచనగా ఉంది.

**మళ్ళీ బీజేపీదే :**

దానికి యోగి ఒక్క ముక్కలో జవాబు చెప్పలేదు, తాను అయోధ్యలో పోటీకి దిగుతాను అని అంటూనే మరోసారి యూపీలో బీజేపీ గెలుస్తుందని కూడా ధీమా వ్యక్తం చేశారు. నూటికి ఎనభై సీట్లు బీజేపీకే వస్తాయని అన్నారు. సమాజ్ వాదీ పార్టీని ఒక కుటుంబ పార్టీగా ఆయన అభివర్ణించారు. రాజ్యసభ ఎన్నికల్లో తన సొంత బాబాయ్ కి సీటు ఇచ్చిన ఘనత ఎస్పీది అని యోగీ సెటైర్లు వేశారు. బడుగులు దళితులు ఇతర వర్గాలకు టికెట్లు ఇవ్వాలని ఎస్పీకి అనిపించలేదా అని ప్రశ్నించారు. ఎస్పీ ఏర్పాటు చేసిన కూటమి యూపీని ముంచేదిగా ఉందని కూడా యోగీ మండిపడ్డారు.

**గెలుపు ధీమాతోనే :**

అయితే రెండు సార్లు బీజేపీకి చాన్స్ ఇచ్చిన యూపీ జనాలు ఈసారి మార్పు కోరు కుంటున్నారని సమాజ్ వాదీ పార్టీ అభిప్రాయ పడుతోంది. అందుకే అయోధ్య నుంచి యోగీ పోటీ చేసినా తాను కాదు ఒక యువ నేతను ముందు పెట్టి ఓడించగలమని అంటున్నారు. ఈసారి గెలిచేది ఎస్పీనే అని అఖిలేష్ నిబ్బరంగా ఉంటూ యోగీకి సవాల్ విసిరారు. దానికి ప్రతిగా యోగీ కూడా మీకు దక్కేది ఇరవై శాతం సీట్లే అని కౌంటర్ ఎటాక్ చేశారు. మొత్తానికి దేశ రాజకీయ గతిని మార్చేసే సత్తా ఉన్న యూపీలో ఆరు నెలల ముందే ఎన్నికల వేడి రాజుకుంది. అది కూడా రాముడి జన్మస్థలం వేదికగా సవాళ్ల పర్వానికి శ్రీకారం చుట్టింది. ఇంతకీ యోగీ అఖిలేష్ ప్రత్యక్షంగా పోటీకి దిగుతారా అంటే అది అయ్యేది కాదనే అంటున్నారు.

# అంబానీ రేంజ్ చూసి మైండ్ బ్లాక్ అయిందో ఏమో.. భారత్‌లో కాలు పెట్టకముందే మస్క్ మాట మార్చేశాడు




**హైదరాబాద్ పెన్ పవర్:** అంతరిక్షంలో వేల ఉపగ్రహాలు వదిలినా.. ఇండియాలో ముకేశ్ అంబానీ నెట్‌వర్క్ దాటి రూపాయి కూడా అదనంగా పిండలేరు" అనే నిజాన్ని ఎట్టకేలకు ఎలన్ మస్క్ గ్రహించినట్లున్నారు. అమెరికాలోలాగా అడిగినంత ఛార్జీలు గుంజేద్దాం అని ఆశపడ్డ స్టార్‌లింక్ బాస్.. భారత టెలికాం మార్కెట్లోకి కాలు పెట్టకముందే ప్లేట్ ఫిరాయించేశారు. మన దేశంలో కూరగాయల కంటే చౌకగా లభించే మొబైల్ డేటాను, ఆఫర్ల వర్షం కురిపించే 'అంబానీ ఇంటర్నెట్ ఆర్మీ'ని చూసి లైట్‌గా మైండ్ బ్లాక్ అయిన మస్క్.. "అయ్యో భారత్‌లో మా సేవలు అందరికీ అందుబాటు ధరల్లోనే ఉంటాయండి" అంటూ దిగొచ్చి చిలకపలుకులు పలుకుతున్నారు. అంతరిక్ష సాంకేతికతతో రాకెట్ స్పీడులో ఇంటర్నెట్ ఇస్తామన్నా ఇక్కడ 'తక్కువ ధర'కే మొదటి ప్రాధాన్యం అనే విషయం బోధపడటంతో.. శాటిలైట్ సేవలకు సైతం స్పెషల్ ఇండియన్ డిస్కౌంట్ వర్తింపజేయక తప్పని పరిస్థితి నెలకొంది.భారత టెలికాం మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్.. ధరల విషయంలో కీలక సంకేతాలు ఇచ్చింది. భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందుబాటు ధరల్లోనే ఉంటాయని మస్క్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే తక్కువ ధరలకు డేటా సేవలు అందిస్తున్న భారత టెలికాం కంపెనీల మధ్య స్టార్‌లింక్ ఎలా నిలదొక్కుకుంటుందన్న ప్రశ్నకు ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**ధరల విషయంలో వెనక్కి తగ్గినట్టేనా?**

స్టార్‌లింక్ ఇంటర్నెట్ ధరలు ఎక్కువగా ఉంటే భారతీయ వినియోగదారులు వాటిని కొనుగోలు చేయరని మస్క్ అభిప్రాయపడ్డారు. అందుకే సేవలను ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకు అందించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే ధరలు ఎంత ఉంటాయి? నెలవారీ చార్జీలు, పరికరాల ఖర్చు ఎంత మేరకు తగ్గుతాయి? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.భారత్‌లో ఇంటర్నెట్ మార్కెట్ ఇతర దేశాలతో పోలిస్తే భిన్నమైనది. ఇక్కడ మొబైల్ డేటా తక్కువ ధరలకే లభిస్తోంది. ఇప్పటికే కోట్లాది మంది వినియోగదారులు సరసమైన ధరలకు 4+, 5+ సేవలను ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టార్‌లింక్ అధిక ధరలతో మార్కెట్‌లోకి వస్తే సాధారణ వినియోగదారులను ఆకర్షించడం సవాలుగా మారుతుంది.

**అంబానీతో పోటీ.. మస్క్‌కు అసలైన పరీక్ష**

రిలయన్స్ జియో అధినేత ముకేశ్ అంబానీ ఇప్పటికే భారత టెలికాం రంగంలో బలమైన స్థానాన్ని సంపాదించారు. తక్కువ ధరల డేటా ప్లాన్లు, విస్తృత నెట్‌వర్క్, భారీ వినియోగదారుల సంఖ్య జియోకు ప్రధాన బలాలు. మరోవైపు స్టార్‌లింక్ ఉపగ్రహాల ఆధారంగా ఇంటర్నెట్ సేవలు అందిస్తుంది. ముఖ్యంగా భూభాగంపై సంప్రదాయ నెట్‌వర్క్ ఏర్పాటు కష్టమైన మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ అందించడంలో ఈ సాంకేతికత ఉపయోగపడే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో జియోతో స్టార్‌లింక్ పోటీని కేవలం ధరల కోణంలోనే చూడలేం. ఒకవైపు తక్కువ ఖర్చుతో మొబైల్ డేటా, ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు ఉంటే.. మరోవైపు శాటిలైట్ ద్వారా ఇంటర్నెట్ అందించే ప్రత్యామ్నాయం ఉంది. ఈ రెండు సేవల వినియోగదారుల అవసరాలు అన్ని సందర్భాల్లో ఒకేలా ఉండవు.

**'అంబానీ ఇంటర్నెట్ ఆర్మీ'పై మస్క్ వ్యాఖ్యలు**

స్టార్‌లింక్ ధరలపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న చర్చకు స్పందిస్తూ 'అంబానీ ఇంటర్నెట్ ఆర్మీ' వాదనలు హాస్యాస్పదంగా ఉన్నాయని మస్క్ వ్యాఖ్యానించారు.. అంబానీ అందించే తక్కువ ధరలతో స్టార్‌లింక్ పోటీ పడలేదని చెబుతూనే మరోవైపు అది పోటీదారుగా మారుతుందని వాదిస్తున్నారు. పోటీ పెరిగితే వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని.. అంబానీ లాభాలు తగ్గినా వ్యాపారం మూతపడిపోదని మస్క్ అభిప్రాయపడ్డారు.

**భారత్‌లో స్టార్‌లింక్‌కు అవకాశాలెంత?**

భారత్‌లో స్టార్‌లింక్ విజయాన్ని నిర్ణయించే అంశాలు ధరలకే పరిమితం కావు. సేవల లభ్యత, ఇంటర్నెట్ వేగం, వాతావరణ పరిస్థితుల్లో పనితీరు, పరికరాల కొనుగోలు ఖర్చు, నెలవారీ చార్జీలు, ప్రభుత్వ అనుమతులు కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు, సంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ సేవలు సరిగా అందుబాటులో లేని ప్రాంతాల్లో స్టార్‌లింక్‌కు అవకాశాలు ఉండవచ్చు. అయితే నగరాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న చౌకైన ఫైబర్ కనెక్షన్లతో పోటీ పడాలంటే ధరల విషయంలో మరింత ఆకర్షణీయమైన ప్రతిపాదనలు అవసరం కావచ్చు.

**చివరికి లాభపడేది వినియోగదారుడేనా?**

స్టార్‌లింక్ భారత్‌లో సరసమైన ధరలకు సేవలు అందించగలిగితే శాటిలైట్ ఇంటర్నెట్‌కు కొత్త వినియోగదారులు వచ్చే అవకాశం ఉంది. అదే సమయంలో పోటీ పెరగడం వల్ల ఇతర సంస్థలు కూడా తమ సేవలను మెరుగుపరచడం లేదా కొత్త ధరల ప్రణాళికలను ప్రవేశపెట్టడం వంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చు. అయితే పోటీ కారణంగా ధరలు తప్పనిసరిగా తగ్గుతాయని ఇప్పుడే నిర్ధారించలేం. మొత్తానికి భారత్‌లో స్టార్‌లింక్ భవిష్యత్తును నిర్ణయించేది మస్క్ వ్యాఖ్యలు మాత్రమే కాదు.. వినియోగదారులకు అందించే తుది ధరలు, సేవల నాణ్యత, స్థానిక మార్కెట్‌కు అనుగుణంగా రూపొందించే వ్యూహం. భారత టెలికాం రంగంలో ఇప్పటికే నెలకొన్న ధరల పోటీని దృష్టిలో పెట్టుకుంటే స్టార్‌లింక్‌కు సరసమైన ధరలే కీలక సవాలుగా మారనున్నాయి.

# సీజేపీ ధర్నాతో ఢిల్లీకి డబుల్ దెబ్బ.. రూ.2,000 కోట్ల వ్యాపార నష్టం.. నేతలకు మేజిస్ట్రేట్ షరతులు



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు నిరసనకారులు 'శాంతియుతంగా' రోడ్డెక్కితే పండగ షాపింగ్ పక్కనబెట్టి వ్యాపారులు ఏకంగా రూ. 2,000 కోట్ల 'సమర్పణ' చెప్పుకోవాల్సి వచ్చింది. ఒకవైపు వ్యాపారుల జేబులు ఖాళీ అవుతుంటే మరోవైపు ఏడాది పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదంటూ మేజిస్ట్రేట్ షరతుల కాగితం చేతిలో పెట్టడంతో సీజేపీ నేతలు ఇప్పుడు ఢిల్లీ వీధుల్లో భావి కార్యాచరణ కోసం స్క్రిప్ట్ వెతుక్కుంటున్నారు.దేశ రాజధాని ఢిల్లీలో సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ (సీజేపీ) చేపడుతున్న ఆందోళనలు రాజకీయంగానే కాకుండా తీవ్ర ఆర్థిక చర్చకు దారితీస్తున్నాయి. ఒకవైపు నిరసనల కారణంగా స్థానిక వ్యాపారాలు అతలాకుతలమవుతున్నాయనే నివేదికలు వస్తుంటే మరోవైపు నిరసనల్లో అరెస్టయిన నేతలకు మేజిస్ట్రేట్ తీవ్ర షరతులతో కూడిన విడుదల ఉత్తర్వులు జారీ చేశారు.పండగల సీజన్ కావడంతో ఢిల్లీలోని ప్రధాన రిటైల్ మార్కెట్లు, కొనుగోళ్లు కళకళలాడాల్సిన సమయంలో సీజేపీ ఆందోళనలు పెను సవాలుగా మారాయి. భద్రతా కారణాల రీత్యా పోలీసులు విధించిన రాకపోకల ఆంక్షల వల్ల సాధారణ ప్రజలు, వినియోగదారులు మార్కెట్లకు రావడం గగనంగా మారింది. ప్రాథమిక అంచనాల ప్రకారం శనివారం నాటి ధర్నాలు, ఆంక్షల కారణంగా సుమారు రూ. 2,000 కోట్ల మేర వ్యాపార లావాదేవీలు నిలిచిపోయినట్లు వ్యాపార వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే ఈ నష్టం అంచనాపై ఇంకా స్వతంత్ర ధ్రువీకరణ వివరాలు వెలువడాల్సి ఉంది.మరోవైపు నిన్న విమానాశ్రయంలో విమానంలో ఉండగానే సీజేపీ కీలక నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కాగా ఢిల్లీ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి విడుదలకు ఆదేశాలు జారీ చేస్తూనే ఒక కఠినమైన షరతు విధించారు. అరెస్టయిన సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ రాబోయే ఏడాది కాలం పాటు ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు సృష్టించకూడదని.. అల్లర్లకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ షరతులు ఉల్లంఘిస్తే తీవ్ర న్యాయపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుండటంతో ఉద్యమాన్ని హింసాత్మకం కాకుండా ఎలా తీసుకెళ్లాలనే దానిపై నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు.సీజేపీ నేడు కూడా తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని ప్రకటించడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అసంబద్ధ సంఘటనలు జరగకుండా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా సీజేపీ నాయకత్వం మధ్యాహ్నం 2 గంటలకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో మేజిస్ట్రేట్ విధించిన షరతులు, నాయకుల అరెస్టులు, తదుపరి ఉద్యమ కార్యాచరణపై తమ అధికారిక వైఖరిని స్పష్టం చేయనున్నారు.ప్రస్తుతం సీజేపీ ముందు రెండు ప్రధాన సవాళ్లు ఉన్నాయి. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మేజిస్ట్రేట్ షరతులు దాటకుండా ప్రజాస్వామ్యయుతంగా నిరసనను ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది మొదటిదైతే.. వరుస ట్రాఫిక్ ఆంక్షలతో విసిగిపోతున్న సామాన్య ప్రజలకు, నష్టపోతున్న వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా ఏ విధమైన వ్యూహాన్ని అనుసరించాలనేది రెండోది. మధ్యాహ్నం జరగబోయే మీడియా సమావేశంతో ఈ ఆందోళనలు ఏ మలుపు తిరుగుతాయో స్పష్టత రానుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## యుద్ధం ఆగలేదు.. సౌదీని వదల్లేదు.. రియాద్ ఎయిర్‌పోర్టుపై మళ్లీ క్షిపణి దాడి.. 12 మంది మృతి



సౌదీ అరేబియాను లక్ష్యంగా చేసుకుని హౌతీ తిరుగుబాటుదారులు మరోసారి క్షిపణి దాడికి పాల్పడటం గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపుతోంది. దేశ రాజధాని రియాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దారుణ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా సుమారు 309 మంది తీవ్రంగా గాయపడ్డారు. పౌర మౌలిక సదుపాయాలు, రవాణా కేంద్రాలపై జరిగిన ఈ దాడి సౌదీ అరేబియాతో పాటు ఇరుగుపొరుగు దేశాల్లోనూ భద్రతాపరమైన తీవ్ర ఆందోళనలకు దారితీసింది. ప్రాంతీయంగా ఇప్పటికే కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య ఈ పరిణామం పరిస్థితులను మరింత సంక్లిష్టం చేసింది. ఈ క్షిపణి దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిలో వివిధ దేశాలకు చెందిన పౌరులు ఉన్నట్లు ప్రాథమిక వివరాలు వెల్లడిస్తున్నాయి. మృతుల్లో నలుగురు సౌదీ అరేబియా పౌరులు, ఇద్దరు బంగ్లాదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారితో పాటు అమెరికా, ఈజిప్ట్, జోర్డాన్, సిరియా, పాలస్తీనా, సూడాన్ దేశాలకు చెందిన పౌరులు కూడా ఈ ఘటనలో బలయ్యారు. దాడి తీవ్రత కారణంగా వందలాది మంది గాయపడటంతో రియాద్‌లోని ఆసుపత్రులకు బాధితులను తరలించి అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు. విమానాశ్రయం వంటి అత్యంత రక్షణ ఉండే ప్రాంతంలో జరిగిన ఈ భద్రతా లోపంపై అధికారులు సమగ్ర విచారణను వేగవంతం చేశారు. పౌరుల ప్రాణాలను, కీలకమైన రవాణా వ్యవస్థను ప్రమాదంలో పడేసేలా జరిగిన ఈ దాడిని అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించింది. ముఖ్యంగా ఖతర్, ఈజిప్ట్ దేశాలు ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం ప్రాంతీయ శాంతిస్థిరత్వాలకు ముప్పని పేర్కొన్నాయి. యెమెన్ అంతర్గత పోరాటం ఆధారంగా సౌదీ నేతృత్వంలోని కూటమికి, హౌతీ తిరుగుబాటుదారులకు మధ్య గత కొన్నేళ్లుగా ఘర్షణలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. గతంలో కూడా సౌదీ అరేబియాలోని చమురు శుద్ధీకరణ కేంద్రాలు, విమానాశ్రయాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ యుద్ధ వాతావరణం, భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో విమానయాన రంగంపై తీవ్ర ప్రభావం పడింది. గగనతల భద్రతను దృష్టిలో ఉంచుకుని పలు అంతర్జాతీయ విమానయాన సంస్థలు రియాద్‌కు వెళ్లే సౌదీ అరేబియా మీదుగా ప్రయాణించే తమ సర్వీసులను తాత్కాలికంగా రద్దు లేదా దారి మళ్లించాయి. దీనివల్ల అంతర్జాతీయ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రియాద్ విమానాశ్రయం ద్వారా ప్రయాణించాల్సిన వారు తమ విమానాల తాజా పరిస్థితిని పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోవడమే కాకుండా సరుకు రవాణా , వ్యాపార కార్యకలాపాలపైనా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సౌదీ భద్రతా దళాలు విమానాశ్రయంలో పరిస్థితిని అదుపులోకి తెచ్చి భద్రతను పునరుద్ధరించే చర్యలు చేపట్టాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రతరం కాకుండా అడ్డుకోవడానికి దౌత్యపరమైన ప్రయత్నాలు తక్షణమే ప్రారంభమవ్వాలని అంతర్జాతీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పెన్సిల్వేనియాలో రక్తపాతం: 9 మందిని కాల్చి చంపి.. నిందితుడు ఆత్మహత్య



అమెరికాలో మరోసారి తుపాకీ సంస్కృతి నెత్తురోడింది. పెన్సిల్వేనియా రాష్ట్రంలోని ఎరీ ప్రాంతంలో జరిగిన అత్యంత దారుణమైన సామూహిక కాల్పుల ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని, కలకలాన్ని నింపింది. ఓ ఇంట్లోకి చొరబడిన దుండగుడు విచక్షణారహితంగా జరిపిన ఈ మారణహోమంలో ఇద్దరు చిన్నారులు.. ఓ గర్భిణితో సహా మొత్తం తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడం యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.

**క్షణాల్లో కరిగిపోయిన ప్రాణాలు**

సాధారణంగా కుటుంబ సభ్యులు ఎంతో హాయిగా, సంతోషంగా గడిపే ఇళ్లలోనే ఈ రక్తపాతం చోటుచేసుకోవడం అత్యంత బాధాకరం. ఇంట్లోకి అకస్మాత్తుగా ప్రవేశించిన దుండగుడు ఏమాత్రం కనికరం లేకుండా తూటాల వర్షం కురిపించడంతో అక్కడున్న వారు ప్రాణభయంతో పరుగులు తీసేలోపే అంతా ముగిసిపోయింది. ఈ దాడిలో మృతుల్లో చిన్నారులు ఉండటం, మరో బాధితురాలు గర్భిణి కావడం ఈ ఘటనను మరింత హృదయవిదారకంగా మార్చింది. ఒకే కుటుంబానికి లేదా ఒకే చోట ఉన్నవారికి చెందిన తొమ్మిది మంది ప్రాణాలు ఇలా గాల్లో కలిసిపోవడంతో ఆ ప్రాంతంలో అంతులేని రోదనలు మిగిలాయి.

**అంతుచిక్కని కారణాలు.. మిస్టరీగా మారిన దాడి**

కాల్పులు జరిపిన అనంతరం నిందితుడు తనను తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. అయితే ఈ దారుణానికి పాల్పడింది ఎవరు? బాధితులతో అతనికి ఏమైనా సంబంధం ఉందా? లేక కుటుంబ వివాదాలు, వ్యక్తిగత కక్షలు దీనికి కారణమా అనే కోణాలపై ఇంకా స్పష్టత రాలేదు. నిందితుడు కూడా మరణించడంతో ఈ ఘోరానికి అసలు కారణాలు ఏమిటనేది దర్యాప్తు అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, లభించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా విచారణను వేగవంతం చేశారు.

**అమెరికాను వేధిస్తున్న తుపాకీ హింస**

అమెరికాలో తరచూ జరుగుతున్న ఇలాంటి కాల్పుల ఘటనలు అక్కడి ప్రజల భద్రతపై తీవ్రమైన నీలి నీడలను కమ్ముతున్నాయి. సులభంగా తుపాకీలు లభించడం, మానసిక ఒత్తిళ్లు, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు ఇటువంటి మారణహోమాలకు దారితీస్తున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమాయక పసిపిల్లలు, గర్భిణులు బలవుతున్న తీరు మానవత్వాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది.

ఈ ఘటనకు సంబంధించిన పూర్తి అధికారిక వివరాలు వెలువడాల్సి ఉన్నప్పటికీ.. ప్రాథమికంగా అందిన సమాచారమే పెను విషాదాన్ని మిగిల్చింది. మృతుల కుటుంబాలకు అండగా నిలవడం.. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మన ఐఏఎఫ్ చీఫ్ తో మామూలుగా ఉండదు.. అమెరికన్ చీఫ్ ముందే వేసేశాడు..



అగ్రరాజ్యాలకు మన ఐఏఎఫ్ చీఫ్ ఐడియా ఉంటే చాలు.. స్టేజి పైనే కాస్త నవ్వుతూనే క్లాస్ పీకేస్తారు. అమెరికా ఎఫ్-35 స్పెషల్ గెస్ట్‌లా భారత్ వచ్చినా దాన్ని కనీసం తాకడానికి కూడా ఒప్పుకోకపోవడంపై వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ వేసిన పంచ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

**"కనీసం జెట్ దగ్గరికి కూడా రానివ్వరు సామీ"**

సంగతేంటంటే.. జోధ్‌పూర్‌లో ఇటీవల ముగిసిన 'తరంగ్ శక్తి-2026' అంతర్జాతీయ వైమానిక విన్యాసాల్లో అమెరికాకు చెందిన ఆరు ఎఫ్-35 ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాలు సందడి చేశాయి. ఇవన్నీ సరే గానీ ఇక్కడ సీన్ ఏంటంటే.. ఈ యుద్ధ విమానాల కొనుగోలుపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా పక్కనే ఉన్న అమెరికా పసిఫిక్ ఎయిర్ ఫోర్సెస్ కమాండర్ జనరల్ కెవిన్ స్నేడర్ వైపు చూస్తూ ఏపీ సింగ్ తనదైన మార్కు చమత్కార విసిరారు. "అయ్యా.. అమెరికా అధికారులు మమ్మల్ని కనీసం ఆ విమానాల కాక్‌పిట్ వైపు చూడనివ్వడం లేదు.. దగ్గరకు కూడా వెళ్లనివ్వడం లేదు.. అలాంటప్పుడు వాటిని మాకు అమ్మే ప్రతిపాదనల గురించి మాట్లాడుకోవడం ఎందుకు దండగ?" అంటూ ఈ ఒక్క మాటతో అమెరికా నుంచి ఎఫ్-35 సేల్స్ గురించి ఎటువంటి అధికారిక ఆఫర్ రాలేదని చాలా కూల్‌గా తేల్చేశారు. మన పైలట్లను కేవలం పక్కన ఫార్మేషన్‌లో ఎగరడానికి మాత్రమే అనుమతి ఇచ్చిన అమెరికా కఠిన "రహస్య నిబంధనలను" ఐఏఎఫ్ చీఫ్ చాలా స్వీట్‌గా ఎండగట్టారు.

**చైనా, పాక్ హడావుడి.. మన ముందున్న ఆప్షన్లేంటి?**

ఒకవైపు చైనా ఇప్పటికే జే-20, జే-35 స్టెల్త్ జెట్లతో డ్రాగన్ గర్జనలు చేస్తోంది. పైగా పాకిస్థాన్‌కు ఈ జే-35 లు సప్లై చేయడానికి చైనా రెడీ అవుతోంది. ఇలాంటి టైమ్‌లో భారత వాయుసేనకు ఐదో తరం యుద్ధ విమానాలు అత్యవసరం. మరి భారత్ ఏం చేయాలి? రష్యా ఎస్‌యూ-57 ఆఫర్ ఇచ్చింది. అమెరికా షో-ఆఫ్ చూపిస్తుంటే రష్యా మాత్రం "మా ఎస్‌యూ-57 తీసుకోండి సామీ" అంటూ ఓపెన్ ఆఫర్ ఇచ్చిందని ఏపీ సింగ్ ధృవీకరించారు. అయితే ధరలు, టెక్నాలజీ బదిలీ చూసుకోకుండా భారత్ తొందరపడదు గాక తొందరపడదు. ఇక మన సొంత అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఆమ్కా) ప్రాజెక్టు రెడీ అవుతోంది. కానీ అది పూర్తిస్థాయిలో ఆకాశంలోకి ఎగరడానికి కాస్త సమయం పడుతుంది.

**గాల్లో తేలడం కాదు.. స్వయం సమృద్ధి ముఖ్యం**

అమెరికా జెట్లను కేవలం దూరం నుంచి చూసి సంబరపడిపోయే రోజులు పోయాయి. భారత్‌కు కావలసింది కేవలం షోరూమ్‌లో ఉన్న మెరిసే ఎఫ్-35 విమానం మాత్రమే కాదు. దానికి సంబంధించిన పూర్తి సాంకేతికత, మన సొంత ఆయుధాలను అనుసంధానించుకునే వెసులుబాటు.. అలాగే దీర్ఘకాలిక నిర్వహణ హక్కులు. అమెరికా తన 'సెక్యూరిటీ రూల్స్' పేరుతో కాక్‌పిట్ కూడా చూపించనప్పుడు అటువంటి విమానాలపై కోట్లు కుమ్మరించడం కంటే మన సొంత ఏఎంసీఏ సామర్థ్యాలను పెంచుకోవడం లేదా టెక్నాలజీ ఇచ్చే భాగస్వాములను ఎంచుకోవడమే శ్రేయస్కరమని ఐఏఎఫ్ చీఫ్ తన సరదా వ్యాఖ్యలతో అమెరికాకు స్పష్టమైన సందేశం ఇచ్చేశారు.

# నేతలు నిర్బంధంలో.. జంతర్ మంతర్ వద్ద ఉత్కంఠగా సీజేపీ ఆందోళన



ఢిల్లీ వీధుల్లో ఈరోజు ఉదయం వినబడుతున్నది కేవలం పోలీసుల బూట్ల చప్పుడు మాత్రమే కాదు... ప్రజాస్వామ్యం గొంతు నొక్కబడుతోందన్న ఆగ్రహ జ్వాలల హోరు.. నాయకులను అర్ధరాత్రి వేళ అకారణంగా అరెస్టు చేసి ఇనుప సంకెళ్లు వేయవచ్చు గాక... కానీ ఒక ఆశయాన్ని, ప్రజా చైతన్యాన్ని ఏ సంకెళ్లైనా ఆపగలవా? తమకు దిశానిర్దేశం చేసే మార్గదర్శకులు జైలు గోడల వెనుక ఉన్నప్పటికీ లొంగేది లేదంటూ గుండె నిండా ధైర్యాన్ని నింపుకుని జంతర్‌మంతర్ వైపు అడుగులు వేస్తున్న వేలాది మంది కార్యకర్తల పోరాటం ఇప్పుడు యావత్ దేశం కళ్లను చెమ్మగిల్లేలా చేస్తోంది. ఇది కేవలం ఒక రాజీనామా కోసం జరుగుతున్న నిరసన కాదు.. నాటి త్యాగాల పునాదులపై నిర్మితమైన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి సామాన్యుడు సాగిస్తున్న ఒక ఆవేదన భరితమైన ధర్మపోరాటం.. ఈ పోరాటం ఏ దిశగా వెళుతుందో చూడాలి మరీ..దేశ రాజధాని న్యూఢిల్లీలో నిరసనల సెగ రోజురోజుకూ ఉద్రిక్తతలను సంతరించుకుంటోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలంటూ 'సిటిజెన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్' (సీజేపీ) చేపట్టిన ఆందోళన తీవ్ర రూపం దాలుస్తోంది. ఎన్ని నిర్బంధాలు, ఆంక్షలు ఎదురైనా సరే తమ డిమాండ్ నెరవేరే వరకు వెనక్కి తగ్గేది లేదని సీజేపీ స్పష్టం చేసింది. నేడు జంతర్‌మంతర్ వద్ద భారీ నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అక్కడ ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయనేది సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

**నాయకులు లేకుండానే ఉద్యమం.. అసలైన సవాల్**

ఈ ఆందోళనకు ముందుండి నడిపిస్తున్న కీలక నేతలు అభిజీత్ దీప్కే, అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌లను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఉద్యమానికి దిశానిర్దేశం చేసే ముఖ్య నాయకులు అందుబాటులో లేని ఈ తరుణంలో.. కార్యకర్తలు, మద్దతుదారులు ఏ స్థాయిలో సమీకృతమవుతారనేది ఇప్పుడు పెద్ద సవాల్‌గా మారింది. నాయకులను నిర్బంధించడం ద్వారా నిరసనలను పూర్తిగా అణచివేయగలమని భావిస్తున్న ప్రభుత్వ వ్యూహం ఫలిస్తుందా? లేక ఈ చర్యలు మరింతగా ఆందోళనకారుల్లో కసితో పాటు ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించేలా చేస్తాయా? అనే ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి. ఉదయం నుంచి జంతర్‌మంతర్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**కోర్టులో నేతలు.. ఉత్కంఠ రేకెత్తిస్తున్న తదుపరి పరిణామాలు**

పోలీసుల అదుపులో ఉన్న ముగ్గురు నేతలను ఇవాళ న్యాయస్థానంలో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కోర్టు తీసుకునే నిర్ణయం.. ఆపై పోలీసుల తదుపరి చర్యలు ఈ ఉద్యమ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలకం కానున్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా డిమాండ్‌తో మొదలైన ఈ పోరాటం.. ఇప్పుడు ప్రజాస్వామ్య హక్కులు.. భావప్రకటన స్వేచ్ఛ చుట్టూ తిరుగుతోంది.

జంతర్‌మంతర్ వద్ద ఏం జరగబోతోంది?

ఢిల్లీ పోలీసుల కఠిన ఆంక్షలు, అనుమతుల నిరాకరణ వంటి సవాళ్లను ఎదుర్కొంటూ సీజేపీ కార్యకర్తలు జంతర్‌మంతర్‌కు చేరుకుంటారా లేక ఉద్రిక్త పరిస్థితుల నడుమ నిరసన భగ్నమవుతుందా అనేది వేచి చూడాలి. నేతలు లేకపోయినా కేడరే స్వయంగా ఈ ఆందోళనను విజయవంతం చేస్తుందా? లేక ఈ పరిణామాలు మరింత పెద్ద రాజకీయ చర్చకు దారితీస్తాయా? అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రాబోయే కొద్ది గంటల్లో ఢిల్లీ రాజధానిలో జరిగే పరిణామాలు దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించేలా కనిపిస్తున్నాయి.

# విజయ్ నిన్న రాహుల్ తో... నేడు మోడీతో !





తమిళనాడు సీఎం గా అయిదు నెలల అనుభవం ఉన్న విజయ్ ఇపుడు దేశ రాజకీయాల్లో కీలకంగా మారిపోయారు అనే చెప్పాలి. ఆయనతో స్నేహం చేయాలని తెలుగు రాజకీయ నేతలు కూడా చూస్తునారు. ఇక కాంగ్రెస్ అయితే తమిళనాడు ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే విజయ్ పార్టీకి మద్దతు ఇచ్చి టీవీకే అధికారంలోకి అతి ముఖ్య కారణం అయింది. అన్నయ్యగా రాహుల్ విజయ్ తో చేతులు కలిపారు. మరో వైపు ఎన్డీయే కూడా విజయ్ అనే కొత్త పొలిటికల్ ఫ్యాక్టర్ ని తమిళనాడులో నిశితంగా పరికిస్తోంది. ఆయనతో వీలైనంతవరకూ సామరస్యంగానే ఎన్డీయే పెద్దలు వెళ్తున్నారు. ఈ మధ్యనే తమిళనాడులో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కీలక సమావేశాన్ని నిర్వహించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా విజయ్ తో కలిసి పాలు పంచుకున్నారు.

**రాహుల్ విత్ విజయ్ :**

ఇక రాహుల్ గాంధీ ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరసబెట్టి నిర్వహిస్తున్న ఆందోళన మధ్యలో సడెన్ గా చెన్నై వచ్చి విజయ్ తో కొద్ది గంటలు గడిపారు. మొదట ఇద్దరూ ఇండోర్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం చెన్నైలోకి ఒక కేఫ్ కి వెళ్ళి అక్కడ కాఫీ తాగుతూ అందరితో సెల్ఫీలు దిగారు. అలా ఎంతో కూల్ గా సరదాగా ఈ ఇద్దరు అగ్ర నేతలు గడిపిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఇది జరిగి ఇరవై నాలుగు గంటలు కూడా కాలేదు. ప్రధాని నరేంద్ర మోడీ తమిళనాడు టూర్ లో విజయ్ ఆయనతో కనిపించారు.

**రైలు ప్రారంభంలో :**

ఇదిలా ఉంటే చెన్నై మెట్రో రైల్ ఫేజ్ 2లో భాగంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పూనమల్లి-వడపళని మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించి, అందులోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ మార్గంలో ప్రయాణికుల కోసం సాధారణ సర్వీసులను కూడా ప్రారంభించారు. తమిళనాడు పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పలు ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కూడా విజయ్ తో ప్రారంభించారు.

**ఢిల్లీ హీట్ ఉండగానే :**

ఒక వైపు ఢిల్లీలో పొలిటికల్ హీట్ కొనసాగుతోంది. సీఈసీ రాజీనామా చేయాలన్న డిమాండ్ తో సాగుతున్న విపక్షాల ఉద్యమం నిరంతర కార్యక్రమంగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే విజయ్ పార్టీ టీవీకే ఇండియా కూటమిలో లేదు. కానీ తమిళనాడు ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామిగా ఉంది. ఇక విజయ్ అయితే అవసరమైన సందర్భాలలో తప్పించి కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు మీదనే ఫోకస్ పెట్టకుండా పాలన చేస్తున్నారు. రాహుల్ గాంధీ విజయ్ భేటీలో ఏమి చర్చించారు తెలియదు. రానున్న రోజులలో టీవీకే కూడా ఢిల్లీ పోరాటాలలో భాగం అవుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది. అయితే ముఖ్యమంత్రిగా విజయ్ కేంద్ర ప్రభుత్వంతో గుడ్ రిలేషన్స్ ని కొనసాగిస్తున్నారు అని అంటున్నారు. దాంతో ఆయన కేంద్ర పెద్దలతో కలిసి అనేక కార్యక్రమాలలో కనిపిస్తున్నారు. మొత్తానికి విజయ్ ఇపుడు దక్షిణ భారతాన అతి ముఖ్యమైన రాజకీయ ఆకర్షణగా ఉన్నారు అని విశ్లేషిస్తున్నారు.

# ఆశ్వయుజమాసం మొదలైంది.. ప్రాధాన్యత.. విశిష్టత ఇదే..!

**బాధ్రపదమాసం ముగిసింది.. ఆశ్వయుజమాసం(అక్టోబర్? 11) ప్రారంభమైంది. ఈ నెలలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. పురాణాల ప్రకారం ఆశ్వయుజ మాసం త్రిమూర్తులైన బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు.. దేవతలైన సరస్వతి, మహాలక్ష్మీ, పార్వతిదేవిలకు అత్యంత ప్రీతికరమైన......వారి పూజలకు చాలా పవిత్రమైన నెల ఆశ్వయుజమాసమని పండితులు చెబుతున్నారు.మరి ఆశ్వయుజ మాసం.. విశిష్టత.. ప్రాధాన్యత గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం..!**





ఆశ్వయుజ మాసంలో జగన్మాత.. పార్వతిదేవి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్థం, తొమ్మిది అవతారలను ధరించింది. ఆయుర్వేద దేవుడు అయిన 'ధన్వంతరీ, త్రిమతాచార్యులలో ద్వైత సిద్ధాంత ప్రవక్త శ్రీ మధ్వాచార్యులు కూడా ఆశ్వయుజమాసంలోనే జన్మించారు.హిందూ సంప్రదాయాల ప్రకారం .. నరకాసురుడు అంతమొందింపబడి ప్రజలందరికి ఆనందాల వెలుగులను పంచిన దివ్య మాసము ఇది!

ఆశ్వయుజ మాసం తొలి రోజు నుంచి తొమ్మిది రోజులు ..దేవి నవరాత్రులు ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా పూజలు చేస్తారు భక్తులు. కొంతమంది కలశాన్ని స్థాపించి, ముగ్గురు అమ్మల మూలపుటమ్మను ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం పాడ్యమి నుంచి ( 2026 అక్టోబర్? 11) తొమ్మిది రోజుల పాటు నియమముగా ఆరాధిస్తారు. దాదాపు ప్రతి దేవాలయంలో కూడా దసరా నవరాత్రి పూజలు జరుగుతాయి.

ఆశ్వీయుజ మాసం అష్టమి, నవమి, దశమి తిథులలో అమ్మవారిని పూజించిన భక్తులకు ఎటువంటి కష్టాలు ఉండవని పురాణాల ద్వారా తెలుస్తుంది. అమ్మవారిని రోజు ఒక్కొక్క అలంకారంలో పూజించి

రోజుకొక నైవేద్యం చొప్పున సమర్పించడం చాలా మంచిదని పండితులు చెబుతున్నారు. కలశ స్థాపనాదులతో పూజించలేని వారు, అమ్మవారి పటానికి గాని, విగ్రహానికి గాని, పుస్తకాలను గాని పూజిస్తూ స్తోత్ర, నామ పారాయణలను చేసినా అలాంటి ఫలితమే కలుగుతుంది.

దసరా ఉత్సవాలు 9 రోజులు ఆ తల్లిని ఆరాధించడం వల్ల ఆ దేవి సంతృప్తి చెంది దుష్ట, గ్రహ పీడలు నశించి అమ్మవారి కృప కటాక్షలు కలుగుతాయని పండితులు చెబుతున్నారు. ఆశ్వయుజ మాసంలో సప్తమి రోజున గోపూజ చేయాలని పండితులు చెబుతున్నారు. ఆరోజు ఉపవాస దీక్షను పాటించాలి. ఇక పూర్ణిమ నాడు "నారదీయ పురాణము" ను పండితులకు తాంబూలములో వుంచి దానంగా ఇవ్వాలి. ఆ రోజు మహిళలు జాగరణ చెయ్యటం వలన లక్ష్మీదేవి సంతోషించి, అష్టైశ్వర్యాలు ప్రసాదిస్తుంది శాస్త్రాల ద్వారా తెలుస్తుంది.ఆశ్వయుజ మాసంలోని బహుళ పక్షములో చతుర్దశి, అమావాస్య తిథులలో దేవాలయ ప్రాంగణంలో దీపారాధాన చేయాలి. ఇంటి ఎదుట సాయంత్రము సమయములో దీపారాధన చేయడం వలన పితృదేవతలు సంతృప్తి చెందుతారని పురాణాల ద్వారా తెలుస్తుంది.

ఆశ్వయుజ మాసం లో చేసే పూజలు ఆచారాల వలన అనంతమైన పుణ్య ఫలాలు కలుగుతాయి. భక్తులను ఎట్టి పరిస్థితులలో విడవకుండా కాపాడే కల్పవల్లి కరుణామయి..ఆ తల్లి.. అనంత రూపాలలో విలసిల్లే శక్తిస్వరూపిణి అయిన తల్లి అమ్మలగన్న అమ్మ ను ఏ రూపములోనైనా, ఏ నామంతోనైనా ఆరాధించవచ్చని పండితులు చెబుతున్నారు.

## దసరా ఉత్సవాలు ప్రారంభం.. విజయవాడ దుర్గమ్మ గుడికి భారీగా భక్తులు..

# క్యూ లైన్ లో గంటల తరబడి ఇబ్బంది పడుతున్న భక్తులు





విజయవాడ ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఉత్సవాల తొలిరోజు ( అక్టోబర్ 11) జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దసరా ఉత్సవాల తొలిరోజు శ్రీ కనకదుర్గమ్మ వారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. దుర్గమ్మ నామస్మరణతో ఇంద్రకీలాద్రి మార్మోగుతోంది. అయితే ఉత్సవాల తొలిరోజే భక్తులకు దర్శన కష్టాలు మొదలయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మూడు క్యూలైన్లలో ఉచిత దర్శనం కల్పిస్తామని ప్రకటించిన అధికారులు, వీఐపీలు, ప్రోటోకాల్ దర్శనాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సి వస్తోందంటూ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. జై దుర్గమ్మ.. జై జై దుర్గమ్మ అంటూ భక్తుల నామస్మరణతో ఇంద్రకీలాద్రి పరిసరాలు మార్మోగుతున్నాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ప్రకటించారు.అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. దసరా ఉత్సవాల తొలిరోజే దర్శనానికి గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు లైన్లలో ఉచిత దర్శనం కల్పిస్తామని అధికారులు ప్రకటించినప్పటికీ, సామాన్య భక్తులకు దర్శనం ఆలస్యమవుతోంది. మరోవైపు వీఐపీలు, ప్రోటోకాల్ దర్శనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారంటూ భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన భక్తులు క్యూలైన్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంన్నారని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు.అమ్మవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఉచిత దర్శన క్యూలైన్లను వేగవంతం చేయాలని భక్తులు కోరుతున్నారు. దసరా ఉత్సవాలు మరో తొమ్మిది రోజుల పాటు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో దర్శన ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని భక్తులు అభిప్రాయపడుతున్నారు. మరి భక్తుల ఆరోపణలపై ఆలయ అధికారులు ఎలా స్పందిస్తారు? ఉచిత దర్శన క్యూలైన్లలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం...!

## దసరా 2026: అమ్మవారికి పూలతో పూజ.. ఎలాంటి పుష్పాలు సమర్పించాలి..

# పాటించాల్సిన నియమాలు ఇవే..




నవరాత్రి ఉత్సవాలు.. బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నిత్యం అమ్మవారిని పూలతో పూజించి బతుకమ్మలు పేర్చి గౌరమ్మదేవిని వివిధ రూపాల్లో పూలతో పూజిస్తారు. అయితే అమ్మవారిని పూలతో పూజించేటప్పుడు కొన్ని నియమాలున్నాయని పండితులు చెబుతున్నారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. . .!

దసరా నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని పూలతో అలంకరించి .. పుష్పాలు సమర్పిస్తూ పూజలు చేయడం సంప్రదాయంగా వస్తున్న ఆచారం. అయితే అమ్మవారిని పుష్పాలు సమర్పించేటప్పుడు కొన్ని నియమాలు పాటించాలని పండితులు చెబుతున్నారు. అమ్మవారి పూజ కోసం తాజాగా శుభ్రంగా ఉండే పూలను మాత్రమే ఉపయోగించాలి. ఎట్టి పరిస్థితిలో రెక్కలను విడదీయకూడదు. వాడిపోయిన, ఎండిపోయిన, పురుగులతో ఉండిన, నేలపై రాలిపోయిన పువ్వులను పూజలో ఉపయోగించకూడదు. ఇలాంటి పూలను ఉపయోగించడం వలన కొన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. అయితే పారిజాతం చెట్టు కింద శుభ్రమైన వస్త్రాన్ని వేసి పూలు రాల్చి వాటితో మాత్రమే పూస చేయాలి. ఎట్టి పరిస్థితిలో చెట్టునుంచి పూలు కోయకూడదని పురాణాల ద్వారా తెలుస్తుంది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. పూజకు పూలు కోసేముందు శుభ్రంగా చేతులు కడుక్కోవాలి. అంతే కాదు భగవన్నామ స్మరణ చేస్తూ పూలు కోయాలి. పూలను కోసేందుకు స్టీలు గిన్నెలు వాడకూడదు. అలా కోసిన పూలను శు భ్రమైన ప్రదేశంలో ఉంచాలి. దసరా నవరాత్రి ఉత్సవాల్లో ఎరుపు, పసుపు రంగు పుష్పాలను అమ్మవారి పూజలో ప్రత్యేకంగా ఉపయోగిస్తారు. మందార, చంపా, మల్లె వంటి పుష్పాలను కూడా పూజలో సమర్పిస్తారు. అమ్మవారికి పూల దండ సమర్పించే టప్పుడు దారానికి పసుపురాసి ఆ దారాన్ని ఉపయోగించాలని పండితులు చెబుతున్నారు. ఎట్టి పరిస్థితిలో తెల్ల దారాన్ని వాడకూడదని పండితులు చెబుతున్నారు. ముఖ్యంగా పూజలో ఉపయోగించే పుష్పాలు తాజాగా, శుభ్రంగా ఉండటంతో పాటు భక్తిశ్రద్ధలతో సమర్పించడం అత్యంత ముఖ్యమైనది. నవరాత్రుల తొమ్మిది రోజులు అమ్మవారిని భక్తితో ఆరాధిస్తూ, తమ సంప్రదాయానికి అనుగుణంగా పుష్పాలు సమర్పిస్తే అమ్మవారి ఆశీస్సులు లభిస్తాయని పండితులు చెబుతున్నారు.

# నీతికథ : చేప చేసిన సాయం..!
# అనాథను వ్యాపారిని చేసింది..




అనాథ అయిన శంకరయ్యను జామ పండ్లు అమ్ముకునే రామయ్య తాత చేరదీసి పెంచి పెద్ద చేశాడు. అయితే శంకరయ్యకు పదిహేనేళ్ల వయసులో రామయ్య తాత అనారోగ్యంతో కన్నుమూశాడు. శంకరయ్య ఎంతో దిగులుపడ్డాడు. పొట్ట నింపుకోవడం కోసం సంతలో మూటలు మోసే పనికి వెళ్లాడు. అక్కడి వ్యాపారులు శంకరయ్యతో ఎక్కువ పని చేయించుకుని తక్కువ డబ్బులు ఇవ్వసాగారు."అయ్యా! అందరికీ ఎక్కువ డబ్బులు ఇస్తూ, నాకు మాత్రం తక్కువ డబ్బులు ఇవ్వడం భావ్యం కాదు" అని శంకరయ్య అడిగాడు."డబ్బు ఎక్కువ ఇవ్వము. ఇష్టముంటే పని చెయ్యి. లేకపోతే వెళ్లిపో" అని వ్యాపారులు నిర్దాక్షిణ్యంగా సమాధానం ఇచ్చారు.ఇదంతా గమనించిన రొట్టెలు అమ్మే అవ్వ శంకరయ్యను దగ్గరకు పిలిచింది."నాయనా! ఇది కలికాలం. నోరున్నవాడిదే రాజ్యం. మీ రామయ్య తాతలా నువ్వూ జామపండ్లను బుట్టలో పెట్టుకుని వీధి వీధి తిరిగి అమ్ముకో. నీకు అప్పుగా వంద రూపాయలు ఇస్తాను" అని ధైర్యం చెప్పింది.

"అలాగే అవ్వా!" అని చెప్పి శంకరయ్య ఆమె దగ్గర వంద రూపాయలు తీసుకున్నాడు. వాటితో జామపండ్లు కొని బుట్టలో పెట్టుకుని వీధి వీధి తిరిగి అమ్మసాగాడు. సాయంత్రానికి పండ్లన్నీ అమ్ముడైపోయేవి. మంచి లాభం కూడా వచ్చేది. కొద్ది రోజుల్లోనే అవ్వ దగ్గర తీసుకున్న వంద రూపాయల అప్పును తీర్చేశాడు.

అలా రోజులు గడుస్తున్నాయి. ఒక రోజు శంకరయ్యకు దారిలో ఒక చెరువు కనిపించింది. అందులో చాలా చేపలు కనిపించాయి."పాపం! వీటికి ఆహారం ఎలా దొరుకుతుందో?" అని ఆలోచించాడు.

ఆ రోజు నుంచి జామపండ్లు అమ్మిన తర్వాత సాయంత్రం అంగడికి వెళ్లి మరమరాలు కొనుక్కునేవాడు. చెరువు గట్టుకు చేరుకుని వాటిని చేపలకు ఆహారంగా వేసేవాడు. ఆ తర్వాత అవ్వ దగ్గర రెండు రొట్టెలు కొనుక్కుని తన గుడిసెకు వెళ్లేవాడు.ఒక రోజు చేపల్లో ఒకటి శంకరయ్యతో మాట్లాడింది."నీ పేరేంటో మాకు తెలియదు కానీ ప్రతిరోజూ క్రమం తప్పకుండా మాకు ఆహారం పెడుతున్నావు. నీకు సాయం చేయాలని ఉంది" అని అంది."నా పేరు శంకరయ్య. నువ్వు నాకు ఎలాంటి సాయం చేయగలవు?" అని శంకరయ్య అడిగాడు.ఆ చేప వెంటనే నీటిలోకి మునిగింది. కాసేపటి తర్వాత నోటితో ఒక బంగారు నాణెం పట్టుకుని ఒడ్డుకు వచ్చింది. ఆ నాణాన్ని శంకరయ్య ముందు ఉంచి, "ఈ బంగారు నాణాన్ని అమ్మి వచ్చిన డబ్బుతో మంచి వ్యాపారం చేసుకో" అని చెప్పింది. శంకరయ్య ఆ నాణాన్ని తీసుకుని తనకు తెలిసిన ఒక పెద్ద మనిషితో కలిసి బంగారు అంగడికి వెళ్లాడు. అక్కడ ఆ నాణెన్ని అమ్మి వచ్చిన డబ్బుతో ఒక అంగడి పెట్టుకున్నాడు. అందులో రకరకాల పండ్లు అమ్మసాగాడు.కొన్ని నెలల్లోనే శంకరయ్య వ్యాపారం బాగా పుంజుకుంది. అతని పరిస్థితి మెరుగుపడింది. అది చూసి రొట్టెలు అమ్మే అవ్వ ఎంతో సంతోషించింది. అయితే వ్యాపారంలో తలమునకలై ఉన్నప్పటికీ, శంకరయ్య ప్రతిరోజూ సాయంత్రం చెరువు వద్దకు వెళ్లి చేపలకు ఆహారం వేయడం మాత్రం మానలేదు.ఒక రోజు శంకరయ్య చాలా సేపు ఆలోచించాడు."ఆ చేప నాకు సాయం చేసినట్టే, నేను కూడా మరొకరికి సాయం చేస్తే బాగుంటుంది" అని అనుకున్నాడు.వెంటనే బంగారు అంగడికి వెళ్లి ఒక బంగారు నాణెం కొన్నాడు. దాన్ని తీసుకుని చెరువు వద్దకు వెళ్లి ఆ చేపను పిలిచాడు. చేప బయటకు రాగానే తన మనసులోని మాట చెప్పి, బంగారు నాణాన్ని దాని నోటికి అందించాడు.చేప ఆ నాణాన్ని తీసుకుని నీటిలోకి వెళ్లి దాచిపెట్టి తిరిగి శంకరయ్య దగ్గరకు వచ్చింది."నీ నిర్ణయం చాలా మంచిది. నువ్వు చేసిన ఈ మంచి పనికి తప్పకుండా మేలు జరుగుతుంది" అని చెప్పింది.చేప మాటలు విన్న శంకరయ్య మనసు తేలికపడింది. సంతోషంగా తన అంగడికి తిరిగి వెళ్లాడు.ఆ మాటలు విన్న శంకరయ్య మనసు ఆనందంతో నిండిపోయింది. తనకు కష్టకాలంలో రామయ్య తాత ఆశ్రయం ఇచ్చిన విషయాన్ని, అవ్వ తనకు వంద రూపాయలు అప్పుగా ఇచ్చి ఆదుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నాడు. తన జీవితంలో తనకు తోడుగా నిలిచిన వారిని ఎప్పటికీ మరచిపోకూడదని నిర్ణయించుకున్నాడు.ఆ రోజు నుంచి శంకరయ్య తన సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడానికి ఉపయోగించసాగాడు. తనకు వచ్చిన అవకాశాలను తనకే పరిమితం చేసుకోకుండా, ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేశాడు. అతని మంచితనం, నిజాయితీ, పరోపకారం గురించి ఊరంతా గొప్పగా చెప్పుకునేది.

# ర్కిటెక్చర్ టు యాక్టింగ్.. నటి ఉణ్ణిమయ ఇన్‌స్పిరేషనల్ జర్నీ

సినిమాల్లో కొందరు నటులు తొలిచూపులోనే గుర్తుండిపోతారు. మరికొందరు నెమ్మదిగా ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదిస్తారు. పాత్ర చిన్నదైనా.. పెద్దదైనా.. తనదైన ముద్ర వేయడం మలయాళ నటి ఉణ్ణిమయ ప్రసాద్ ప్రత్యేకత. 'జోజి'లో బిన్సీగా ఆమె నటనకు విశేష గుర్తింపు వచ్చింది. అయితే ఆమె ప్రయాణం నటనతోనే మొదలుకాలేదు. ఆర్కిటెక్ట్‌గా చదువు.. కాస్టింగ్ డైరెక్టర్‌గా, అసిస్టెంట్ డైరెక్టర్‌గా అనుభవం.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు.. ఇలా సినిమా ప్రపంచాన్ని పలు కోణాల్లో చూసిన తర్వాత నటిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు.ఉణ్ణిమయ ప్రసాద్ ఆర్కిటెక్చర్ చదివారు. తిరువనంతపురంలోని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఆర్కిటెక్చర్ విద్యను అభ్యసించారు. అయితే చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తి ఉండేది. అయినప్పటికీ సినిమాల్లోకి వెంటనే వచ్చేయాలని ఆమె తొందరపడలేదు. ఆర్కిటెక్చర్ రంగంలోనూ పనిచేస్తూనే సినిమాతో తన అనుబంధాన్ని కొనసాగించారు. ఇప్పటికీ నటనతో పాటు ఆర్కిటెక్చర్ ప్రాజెక్టులు కూడా చేస్తున్నట్టు ఆమె గతంలో చెప్పుకున్నారు. ఇదే ఆమె ప్రయాణంలోని ప్రత్యేకత. చాలామంది నటులు కెమెరా ముందే తమ కెరీర్‌ను మొదలుపెడతారు. కానీ ఉణ్ణిమయ మాత్రం సినిమా ఎలా తయారవుతుందో తెలుసుకోవడానికి కెమెరా వెనుక కూడా పనిచేశారు. ఒక కథను తెరపైకి తీసుకురావడంలో నటుడితోపాటు దర్శకుడు, కాస్టింగ్ టీమ్, నిర్మాణ బృందం చేసే పనిని దగ్గరగా చూశారు. ఆ అనుభవమే తర్వాత ఆమె నటనలోనూ కనిపించింది.

### కాస్టింగ్ డైరెక్టర్‌గా తొలి అడుగులు

2016లో వచ్చిన 'మహేషింటే ప్రతీకారం' ఉణ్ణిమయ సినీ ప్రయాణంలో కీలకమైన దశ. ఈ చిత్రానికి ఆమె కాస్టింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. అదే సినిమాలో చిన్న పాత్రలోనూ కనిపించారు. ఆ తర్వాత 'మాయానది', 'తొండిముతలుం దృక్సాక్షియుం', 'కుంబళంగి నైట్స్' వంటి చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఇలా కెమెరా ముందు కనిపించడానికి ముందే కెమెరా వెనుక సినిమా భాషను అర్థం చేసుకున్నారు.

### చిన్న పాత్రలే.. కానీ ప్రత్యేక గుర్తింపు

2013లో వచ్చిన '5 సుందరికళ్'లో నటిగా పరిచయమైన ఉణ్ణిమయ.. ఆ తర్వాత వరుసగా విభిన్న పాత్రలు చేస్తూ వచ్చారు. 'మహేషింటే ప్రతీకారం', 'అనురాగ కరిక్కిన్ వెల్లం', 'తొండిముతలుం దృక్సాక్షియుం', 'పరవ', 'వరతన్', 'ఒరు కుప్రసిద్ధ పయ్యన్', 'వైరస్' వంటి చిత్రాల్లో ఆమె కనిపించారు. 2018లో వచ్చిన 'ఫ్రెంచ్ విప్లవం'లో వయసు మీదపడిన మహిళ పాత్రను కూడా పోషించారు.

### 'అంజామ్ పాతిరా'.. పోలీస్ పాత్రతో గుర్తింపు

2020లో వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ 'అంజామ్ పాతిరా' ఉణ్ణిమయ కెరీర్‌లో మరో ముఖ్యమైన మలుపు. ఇందులో డీసీపీ కేథరిన్ మారియా పాత్రలో ఆమె నటించారు. సీరియస్ పోలీస్ అధికారిణిగా కనిపించిన ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆ పాత్ర తర్వాత ఉణ్ణిమయకు వరుసగా పోలీస్ పాత్రలే రావడం మొదలైంది. అయితే ఒకే రకమైన పాత్రల్లో ఇరుక్కుపోవడం ఇష్టం లేక కొన్ని అవకాశాలను ఆమె తిరస్కరించారు. 2026లో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. 'అంజామ్ పాతిరా' తర్వాత వచ్చిన చాలా ఆఫర్లు పోలీస్ పాత్రలేనని.. టైప్‌కాస్ట్ అవుతాననే ఉద్దేశంతో వాటిలో కొన్ని చేయలేదని చెప్పారు.

### అవార్డు తెచ్చిన బిన్సీ

'జోజి'లోని బిన్సీ పాత్ర ఉణ్ణిమయ కెరీర్‌కు కొత్త స్థాయి తీసుకొచ్చింది. ఈ నటనకు 52వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల్లో ఉత్తమ క్యారెక్టర్ నటిగా పురస్కారం అందుకున్నారు. ఇది కేవలం ఒక అవార్డు మాత్రమే కాదు. ఇంతకాలం చిన్న పాత్రలతో కనిపించిన నటికి.. ఒక పాత్రను ఎంత బలంగా మలచగలదో గుర్తించిన సందర్భం. బిన్సీ పాత్రతో ఉణ్ణిమయ పేరు మలయాళ ప్రేక్షకుల్లో మరింత బలంగా స్థిరపడింది. ఆమెకు ఈ పాత్ర ఎందుకు సరిపోయిందో కూడా ఉణ్ణిమయ స్వయంగా వివరించారు. ఇంతకుముందు ఎక్కువగా చిన్న పాత్రలు చేసిన నటిగా తనను చూసిన ప్రేక్షకులకు 'జోజి'లో తన పాత్ర ఎంత కీలకమో వెంటనే అర్థం కాకపోవచ్చని చెప్పారు. అదే పాత్రకు ఒక రకమైన సహజత్వాన్ని తెచ్చిందని ఆమె భావించారు.

# 1. వృద్ధులకు ఇంటింటికీ ఆరోగ్య పరీక్షలు - వివరాలు



**వృద్ధులకు ఇంటింటికీ ఆరోగ్య పరీక్షలు**

60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్ల కోసం వైద్య సిబ్బంది నేరుగా ఇళ్లకు వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. బిపి , షుగర్ లెవెల్స్ పరీక్షించి, అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నారు. వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు.

# 2. పిల్లలకు పోషకాహారం:

## శారీరక, మానసిక ఎదుగుదలకు అత్యవసరం




**పిల్లలకు పోషకాహారం ఎందుకు ముఖ్యం?**

బాల్యంలో అందించే సమతుల్య ఆహారమే పిల్లల భవిష్యత్తుకు పునాది. శారీరక ఎదుగుదలకు, మెదడు చురుకుదనానికి అవసరమైన పోషకాలు రోజూ అందాలి. ప్రతిరోజూ పిల్లల ఆహారంలో పాలు, గుడ్లు, ఆకుకూరలు మరియు తాజా పండ్లు చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి చదువుపై ఏకాగ్రత కుదురుతుంది.

# 3. TG SAFE: కల్తీ ఆహారంపై FSSAI కఠిన నిఘా



కల్తీ ఆహారపదార్థాలు విక్రయించే హోటళ్లు, తినుబండారాల కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇటీవల నిబంధనలు ఉల్లంఘించి, అపరిశుభ్ర వాతావరణంలో నడుస్తున్న పలు రెస్టారెంట్ల లైసెన్సులను అధికారులు రద్దు చేశారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 4. ఇంటివంట ఖర్చులు:

## నిత్యావసరాల ధరలతో మారుతున్న బడ్జెట్




**ఇంటివంట ఖర్చులు పెరుగుతున్నాయా?**

మారుతున్న ఆర్థిక పరిస్థితులు, మార్కెట్లో కూరగాయలు, వంట నూనెలు, మరియు పప్పుధాన్యాల ధరలు పెరగడం వల్ల నెలవారీ బడ్జెట్ అంచనాలు పూర్తిగా మారుతున్నాయి. దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలలో ఇంటివంట ఖర్చులు గతంతో పోలిస్తే మరింత భారంగా మారుతున్నాయని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఆరోగ్యాన్ని మరియు అద్భుతమైన రుచిని అందించే సాంప్రదాయ వంటకం ఇది. వామాకులో జీర్ణశక్తిని పెంపొందించే ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. తాజా వామాకులను దోరగా వేయించి, పచ్చిమిర్చి, చింతపండు, వెల్లుల్లి మరియు తాలింపుతో నూరి తయారుచేసే ఈ పచ్చడి కడుపు ఉబ్బరం మరియు గ్యాస్ సమస్యలను తక్షణమే నివారిస్తుంది.



# మూడో టీ20లో భారత్ థ్రిల్లింగ్ విక్టరీ..
# సిరీస్‌లో 2-1 ఆధిక్యం



ఇండోర్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో టీమిండియా 14 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటర్లు, ఆ తర్వాత బౌలర్లు సమష్టిగా రాణించడంతో భారత్ గెలుపొందింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 223 పరుగుల భారీ స్కోరు సాధించి ఆలౌటైంది. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (30 బంతుల్లో 69; 6 ఫోర్లు, 5 సిక్సర్లు) విండీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతనికి ఇషాన్ కిషన్ (18 బంతుల్లో 37) తోడవడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత తిలక్ వర్మ (28), నితీశ్ కుమార్ రెడ్డి (21), అక్షర్ పటేల్ (20) కూడా కీలక పరుగులు జోడించడంతో భారత్ భారీ స్కోరు చేయగలిగింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ చేజ్, షమార్ స్ప్రింగర్, షమార్ జోసెఫ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. 224 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో వెస్టిండీస్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ షాయ్ హోప్ (5)ను అర్ష్‌దీప్ సింగ్ తక్కువ స్కోరుకే పెవిలియన్ చేర్చాడు. అయితే, షిమ్రాన్ హెట్మెయర్ (43), కమిల్ పూరన్ (42) దూకుడుగా ఆడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో విండీస్ లక్ష్యానికి దూరమైంది. చివర్లో షమార్ స్ప్రింగర్ (11 బంతుల్లో 35 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లతో సత్తా చాటగా, నమన్ ధీర్ 2 వికెట్లు తీశాడు. ఈ సిరీస్‌లో ఒక జట్టు లక్ష్యాన్ని కాపాడుకోవడం ఇదే తొలిసారి. మ్యాచ్‌కు మంచు ప్రభావం పెద్దగా లేకపోవడం భారత బౌలర్లకు కలిసొచ్చింది. ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్ ఈ నెల 14న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరగనుంది.

# టెస్టుల్లో చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్ పేసర్

**టెస్ట్ క్రికెట్‌లో హ్యాట్రిక్ సాధించిన బంగ్లాదేశ్ పేసర్ హసన్ మహమూద్**

**ఈ ఘనత సాధించిన తొలి బంగ్లా ఫాస్ట్ బౌలర్‌గా రికార్డు**

**అబుదాబిలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న టెస్టులో ఈ అరుదైన ఫీట్**

**మొత్తం 5 వికెట్లు పడగొట్టి.. అత్యంత వేగంగా 50 వికెట్లు పూర్తి**



బంగ్లాదేశ్ యువ ఫాస్ట్ బౌలర్ హసన్ మహమూద్ టెస్ట్ క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి సంచలనం సృష్టించాడు. ఈ ఘనత సాధించిన తొలి బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్‌గా, దేశం తరఫున మూడో బౌలర్‌గా అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. బంగ్లా జట్టు తరఫున టెస్టుల్లో ఇప్పటివరకు ఇద్దరు స్పిన్నర్లు మాత్రమే హ్యాట్రిక్ సాధించగా, ఓ పేసర్ ఈ ఫీట్ అందుకోవడం ఇదే తొలిసారి.అబుదాబిలోని షేక్ జాయెద్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ మూడో రోజైన ఆదివారం ఈ అద్భుతం చోటుచేసుకుంది. బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 346 పరుగులకు ఆలౌట్ కాగా, బదులుగా బ్యాటింగ్ చేస్తున్న ఆఫ్ఘనిస్థాన్ 220/5 స్కోరుతో నిలిచిన దశలో 26 ఏళ్ల హసన్ మహమూద్ విజృంభించాడు. ఇన్నింగ్స్ 83వ ఓవర్‌లో వరుస బంతుల్లో ముగ్గురు బ్యాటర్లను పెవిలియన్‌కు పంపాడు. తొలుత ఇస్మత్ ఆలమ్‌ను (1) క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాతి బంతికే ఖైస్ అహ్మద్‌ను వికెట్ కీపర్ లిట్టన్ దాస్ అద్భుతమైన క్యాచ్ ద్వారా ఔట్ చేశాడు. ఇక మూడో బంతికి జియా-ఉర్-రెహ్మాన్‌ను ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. హసన్ మహమూద్ కంటే ముందు బంగ్లాదేశ్ తరఫున లెగ్ స్పిన్నర్ అలోక్ కపాలి (2003లో పాకిస్థాన్‌పై), ఆఫ్ స్పిన్నర్ సొహగ్ గాజీ (2013లో న్యూజిలాండ్‌పై) మాత్రమే టెస్టుల్లో హ్యాట్రిక్ సాధించారు. ఈ మ్యాచ్‌లో హసన్ మరో ఘనత కూడా అందుకున్నాడు. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌లో చివరి వికెట్‌ను పడగొట్టి ఐదు వికెట్ల హాల్‌ను పూర్తి చేశాడు. దీంతో టెస్టుల్లో 50 వికెట్ల మైలురాయిని కూడా చేరుకున్నాడు. బంగ్లాదేశ్ తరఫున అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన పేసర్‌గా నిలిచాడు. హసన్ మహమూద్ దెబ్బకు ఆఫ్ఘనిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 240 పరుగులకే కుప్పకూలింది. దీంతో బంగ్లాదేశ్‌కు 106 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

# అంతర్జాతీయ బాలికా దినోత్సవం వేళ.. స్మృతి మంధానకు ప్రత్యేక గౌరవం



భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్, స్టార్ బ్యాటర్ స్మృతి మంధానకు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్యసమితికి చెందిన యునిసెఫ్ ఇండియా ఆమెను తమ 'సెలబ్రిటీ అడ్వకేట్'గా నియమించింది. ఈ కొత్త బాధ్యతలో భాగంగా బాలికల హక్కులు, భద్రత, వారి సామర్థ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు క్రీడల్లో బాలికలకు సమాన అవకాశాలు కల్పించేందుకు స్మృతి కృషి చేస్తుంది. బాలికల ఆరోగ్యం, శ్రేయస్సు, సాధికారత కోసం యునిసెఫ్ ఇండియా చేపట్టే కార్యక్రమాలకు మంధాన మద్దతుగా నిలవనుంది. ఈ నియామకంపై స్మృతి మంధాన హర్షం వ్యక్తం చేసింది. "యునిసెఫ్ ఇండియా సెలబ్రిటీ అడ్వకేట్‌గా చేరడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. క్రికెట్ ఆడుతూ పెరిగిన నాకు, ప్రతి కల ఒక అవకాశంతోనే మొదలవుతుందని తెలిసింది. కఠోర శ్రమ, పట్టుదల, ప్రోత్సాహం ఉంటే ఆ అవకాశాన్ని అద్భుతంగా మార్చుకోవచ్చు. ప్రతి చిన్నారి, యువత పెద్ద కలలు కని, వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే అవకాశం పొందాలి" అని ఆమె పేర్కొంది. గతంలో కూడా స్మృతి లింగ సమానత్వంపై యునిసెఫ్-ఐసీసీ నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంది.యునిసెఫ్ ఇండియా ప్రతినిధి సింథియా మెక్‌కాఫ్రే మాట్లాడుతూ.. స్మృతి నియామకంపై ఆనందం వ్యక్తం చేశారు. "ఒక యువ అథ్లెట్‌గా ప్రయాణం మొదలుపెట్టి, ప్రపంచ స్థాయి క్రికెట్ ఐకాన్‌గా ఎదిగిన స్మృతి ప్రస్థానం.. ప్రతిభకు అవకాశం తోడైతే ఏం సాధించవచ్చో బాలికలకు నిరూపిస్తుంది. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా ఉన్న భారత్‌లో, బాలికల హక్కులు, నాయకత్వం, శ్రేయస్సుపై పెట్టుబడి పెట్టడమే దేశానికి అత్యంత తెలివైన పెట్టుబడి. ప్రతి బాలిక నేర్చుకోవడానికి, ఆడటానికి, నాయకత్వం వహించడానికి, తన సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి స్మృతితో కలిసి పనిచేయాలని ఎదురుచూస్తున్నాం" అని వివరించారు. ఇటీవలే హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ నుంచి తప్పుకోవడంతో స్మృతి మంధాన జట్టు పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. 2025లో తొలిసారిగా ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో ఆమె కీలక సభ్యురాలు. అదే ఏడాది, ఒక క్యాలెండర్ ఇయర్‌లో 1,000 వన్డే పరుగులు చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డు సృష్టించింది.

2026 నాటికి మహిళల అంతర్జాతీయ క్రికెట్, టీ20 ఫార్మాట్లలో అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా ఆమె నిలిచింది. ప్రస్తుతం మహిళల వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న స్మృతి, అర్జున అవార్డు గ్రహీత, అలాగే రెండుసార్లు 'ఐసీసీ ఉమెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును కూడా గెలుచుకుంది.



**అమృత అయ్యర్ అద్భుతమైన పచ్చ ఆకుపచ్చ దుస్తులలో సొగసైనదిగా కనిపిస్తుంది**

# మమితా బైజు టాలీవుడ్ లో
# మరో ఛాన్స్!

-ప్రేములు-తో యువత హృదయాలను కొల్లగొట్టిన అందాల భామ మమితా బైజు సౌత్ ఇండియన్ చిత్రసీమలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోతుంది. క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో, సహజమైన నటనతో అభిమానులను సంపాదిం చుకున్న యంగ్ సెన్సేషన్ టాలీవుడ్‌లో దూకుడు పెంచారు. ఇప్పటికే టాలీవుడ్‌లో విశ్వనాథ్ అండ్ సన్స్ లో నటించిన అమ్మడు తాజాగా మరో భారీ అవకాశం అందుకుందని ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది.ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (ూఎజఖ) నుంచి రాబోతున్న ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం -జై హనుమాన్- లో మమితా బైజు కీలక పాత్రలో ఎంపికైందనే వార్తలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొని ఉండగా ఇందులో రిషబ్ శెట్టి హనుమంతుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో మమిత భాగమైతే.. అమ్మడి కెరీర్‌కు ఇది బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్ కావడం ఖాయం.



**అయితే టాలీవుడ్‌లో మమితా బైజు హడావుడి ఇక్కడితో ఆగిపోలేదు.**

తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ య్యేందుకు సొగసరి వరుసగా పెద్ద ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతున్నారు. కొత్త ప్రాజెక్ట్ లకు సంబంధించి జోరుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. తన పీఆర్ టీమ్ ఇక్కడా చురుకుగా పని చేస్తుందని తెలిసింది. మరోవైపు మేనేజర్లు నిర్విరామంగా కొత్త అవకాశాల వేటలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది.ఒకవైపు మలయాళ చిత్రాల్లో నటిస్తూనే మరోవైపు టాలీవుడ్‌లోనూ టాప్ మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది మమిత. -ప్రేములు- సక్సెస్ ఇచ్చిన జోరును కంటిన్యూ చేస్తూ తెలుగులోనూ బ్యాక్ టు బ్యాక్ క్రేజీ ఆఫర్లను సొంతం చేసుకుంటోంది. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ సౌత్ ఇండస్ట్రీలో ప్రత్యేకమైన మార్కెట్‌ను క్రియేట్ చేసుకుంటోంది.మమితా బైజు కమిట్ అవుతోన్న చిత్రాల ప్రచార సరళిని చూస్తే? రాబోయే రోజుల్లో టాలీవుడ్‌లో మలయాళ భామ హవా మరింత జోరుగా సాగడం ఖాయమనిపిస్తోంది. కంటెంట్ ఓరియెంటెడ్ పాత్రలతో పాటు, స్టార్ హీరోల సరసన పాన్-ఇండియా స్థాయి ప్రాజెక్ట్‌లను దక్కించుకుంటూ దూసుకెళ్తున్న తీరు యువ నటీమణులకు స్ఫూర్తిగా నిలుస్తుంది.



**బోల్డ్ లెదర్ అథ్లీజర్ స్ట్రీట్‌వేర్ లుక్‌లో నోరా ఫతేహి మెరుపులు**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965